# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 217 | ఆదివారం 03-08 -2025 | పేజీలు : 12 | వెల-3




# అన్నదాతకు అండగా..

## చంద్రన్న ఉన్నంత వరకు భరోసా

చంద్రన్న ఉన్నంత వరకు భరోసా

సాగుకు చేయూతగా అన్నదాత సుఖీభవ

ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా అమలు

46.86 లక్షల మంది రైతులకు

రూ.3,174 కోట్ల నిధులు విడుదల

కేంద్ర సాయంతో కలిపి ఏటా 20 వేలు

వ్యవసాయంలో సాంకేతికతకు పెద్దపీట

వచ్చే సీజన్‌కు వెలిగొండ తొలిదశ పూర్తి

మేలు చేసే ప్రభుత్వానికి అండగా నిలవండి

ప్రకాశం జిల్లా తూర్పువీరాయపాలెం

సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు

అన్నదాతలను అన్నివిధాలా ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. రైతులకు సాగులో ఆర్థిక ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా 'అన్నదాత సుఖీభవ'ను అమలు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్‌తో ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రప్రభుత్వం ఈ పథకం కింద రూ.14 వేలు కలిపి ఏటా రూ.20 వేల నగదును జమ చేస్తుందని అన్నారు. చంద్రన్న ఉన్నంతవరకు రైతుకు భరోసా ఉంటుందని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకాన్ని శనివారం ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పువీరాయపాలెంలో చంద్రబాబు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకంలో తొలివిడతగా 46.86 లక్షల మంది రైతులకు సుమారు రూ.3,174.42 కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేశారు. ఇందుకు సంబంధించిన మెగా చెక్‌ను మహిళా రైతులు నాగలక్ష్మి, షేక్ మున్నాలకు అందజేశారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రభుత్వం ద్వారా అందుతున్న లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. సాధారణ సభలకు భిన్నంగా పూర్తిగా పల్లెటూరి వాతావరణంలో పచ్చని పొలాల మధ్య సుమారు రెండు గంటల పాటు కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. వ్యవసాయంలో సాంకేతిక వినియోగం, ప్రక ృతి సేద్యం, మైక్రో ఇరిగేషన్ అమలు, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కరోనాను సైతం జయించి పంటల సాగు చేసిన రైతన్నకు అండగా టీడీపీ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. అందుకే ధరలు లేక నష్టపోతున్న నల్లబర్లీ పొగాకు, మామిడి, కోకో ఆయిల్ రైతుల ఉత్పత్తులు కొనుగోలు



# అన్నీ తానే.. అంతా తందానే!



బ్యారేజీలు ఎప్పుడు, ఎక్కడ, ఎలా కట్టాలో ఆయనే చెప్పారు

నీటి నిల్వ నిర్ణ యమూ ఆయనదే.. ఓఅండ్ఎం చేయించలేదు

అంచనాలు పెంచిందీ.. కాంట్రాక్టులను సవరించిందీ ఆయనే

బ్యారేజీలు కూలడానికి, అవకతవకలకు కారణం కేసీఆరే

బ్యారేజీలు ఎక్కడ కట్టాలన్నది కేసీఆర్, హరీశ్ సొంత నిర?యమే

వీళ్లు నిర్ణయిుం తీసుకుని, ఆ తర్వాత వ్యాప్కోసకు బాధ్యతలు

హైపవర్ కమిటీ నిర్ణయాన్నీ తుంగలో తొక్కేశారు

భారీఎత్తున ప్రజాధనం దుర్వినియోగానికి కారణమయ్యారు

మేడిగడ్డ ఏడో బ్లాకు పునరుద్ధరణ బాధ్యత ఎల్ అండ్ టీదే

అన్నారం, సుందిళ్ల లోపాలు సరిచేయాల్సింది నిర్మాణ సంస్థలే

కమిషన్‌కు కేసీఆర్, హరీశ్ తప్పుడు సాక్ష్యాలిచ్చారు

**హైదరాబాద్,** కాళేశ్వరం ప్లానింగ్, ఎగ్జిక్యూషన్, కంప్లీషన్, ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ మాత్రమే కాదు.. ధరలు, కాంట్రాక్టుల సవరణల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పూర్తి బాధ్యత కేసీఆర్‌దేనని జస్టిస్ ఘోష్ కమిషన్ తేల్చింది. అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే.. రాజకీయ నాయకులు బాధ్యతా రహితంగా పని చేశారని తప్పుబట్టింది. అంతేనా.. నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీపైనా ఘాటుగానే స్పందించింది. మేడిగడ్డలోని ఏడో బ్లాకును ఆ సంస్థ సొంత ఖర్చులతో పునర్నిర్మించాలని తేల్చి చెప్పింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవలే తన నివేదికను ప్రభుత్వానికి అందజేసిన సంగతి తెలిసిందే



2లో

2లో



# నువ్వు లేపేస్తా అంటే.. ఇక్కడ ఉన్నది సీబీఎన్

రప్పా, రప్పా ఏమిటో ప్రజలు ఆలోచించాలి

నా 49 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి నాయకుడినీ, పార్టీనీ చూడలేదు

జగన్, ఆ పార్టీ నేతలపై చంద్రబాబు ఫైర్

'49 ఏళ్లుగా రాజకీయాలలో ఉన్నా.. నా అనుభవంలో ప్రస్తుతం ఉన్నంత దారుణ పరిస్థితి ఎన్నడూ చూడలేదు. రాజకీయమంటే మనల్ని చూసి పది మంది నేర్చుకోవాలి. అంతిమ లక్ష్యం అధికారమే అయినా నిబద్ధత, నైతిక విలువలు, కట్టుబాట్లు ఉం డాలి. కానీ మన రాష్ట్రంలో ఇప్పుడు ఒకాయన వ్యవహారం ఎలా ఉందో చూడండి.. ఆయనను చూసి ఏమి నేర్చుకోవాలి? గొడ్డలి వేటా? బూతుల పంచాంగమా? రప్పా, రప్పా ఏమిటో ప్రజలు ఆలోచించాలి. మా వాళ్లను మీ ఇళ్లకు పంపితే లేపేస్తారని నెల్లూరులో అతను మాట్లాడాడు. నువ్వు లేపేస్తా అంటే.. చూడటానికి ఇక్కడ ఉంది సీబీఎన్' అంటూ వైసీపీ అ?ధినేత జగన్‌ను పరోక్షంగా ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు.




యాదాద్రి పవర్ ప్లాంట్‌లో 4,000 మెగావాట్ల విద్యుదుత్పాదన

పర్యావరణ అనుమతులు రావడం తో ముమ్మరంగా పనులు

మార్చి 2026 నాటికి మొత్తం ప్లాంట్ సిద్ధం చేసేలా కార్యాచరణ

హామీ ఇచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టి

రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు అందించేందుకు యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ సిద్ధమవుతోంది. పవర్‌ప్లాంట్ నిర్మాణం లో ఒక్కో ఘట్టాన్ని విజయవంతంగా పూర్తిచేస్తున్న జెన్‌కో యంత్రాంగం విద్యుదుత్పాదన చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణను ఒక్కోటిగా నెరవేరుస్తోం ది. శుక్రవారం కీలకమైన యూనిట్-1 నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అ నుసంధానించే ప్రక్రియను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రారంభించారు. జిల్లాలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి ఇప్పటి వరకు రెండు యూనిట్ల ద్వారా 1,600 మెగావాట్ల విద్యుదుత్పత్తికి లైన్‌క్లియర్ అయింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరునాటికి మిగిలిన మూడు యూనిట్లు కలిపి మొత్తం 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టడమేగాక దీన్ని గ్రిడ్‌కి అనుసంధానం చేసేందుకు అవసరమైన పనులన్నీ పూర్తిచేస్తామని జెన్‌కో ఇంజనీర్లు శుక్రవారం జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టికి వివరించారు.

2లో

## జగన్‌పై తీవ్రంగా మండిపడిన హోంమంత్రి వంగలపూడి అనిత

జగన్‌కు కేజీకి, టన్నుకు తేడా తెలియదని ఎద్దేవా

మామిడి కాయలు తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని విమర్శ

రైతుల విషయంలో రాజకీయం చేయవద్దని హితవు

2లో

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత తీవ్రంగా విమర్శలు గుప్పించారు. పొగాకు రైతుల వద్దకు వెళ్ళిన జగన్మోహన్ రెడ్డి కేజీకి, టన్నుకు తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. మామిడి రైతుల వద్దకు వెళ్లి మామిడి కాయలు



# అన్నదాతకు అండగా..

చేసి ఆదుకున్నామన్నారు. ప్రపంచంలో ఎప్పటికప్పుడు మారుతున్న రాజకీయ పరిణామాలు కూడా ఇక్కడ సాగుపై పడుతున్నాయని, అమెరికా అధ్యక్షుడు ఆకస్మికంగా ప్రకటించిన పన్నుల వల్ల ఇక్కడ ఆక్వా, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ప్రతికూలత ఉంటుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. వ్యవసాయంలో రైతులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి వ్యవస్థపై ప్రత్యేక ద ృష్టి సారించిందని చంద్రబాబు చెప్పారు. గోదావరి–బనకచర్ల పథకం ద్వారా రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబరు నాటికి పూర్తి చేస్తామని తెలిపారు.

**15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం** ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం స్త్రీశక్తి పథకం అమలులోకి రానుందని చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలో 2.62 కోట్లమందికి ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతుందన్నారు. ఉచితంగా 3 సిలిండర్లు, నెలనెలా 1న పేదల సేవలో పేరుతో సామాజిక పింఛన్లు, ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికి రూ.15వేల నగదు ఇప్పటికే అమలు చేస్తున్నామని చెప్పారు. అప్పుడప్పుడు కొత్త బిచ్చగాళ్లు వచ్చి అబద్ధాలు చెబితే నమ్మవద్దని ప్రజలను కోరారు. ఎన్ని కష్టాలు ఉన్నా పేదల సంక్షేమం కోసం, ప్రజల సుఖం కోసం పనిచేస్తానన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ కల్యాణ్ కలిసి రావ డం, రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీతో కలిసి కూటమిగా పోటీ చేస్తే ప్రజ లు మంచి ఫలితాలు ఇచ్చారని అన్నారు. ఈ రోజు సభలో ప్రధాని ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారని, ఆడబిడ్డలు బొట్టు తుడిచేసిన వారిని మట్టుబెట్టిన ఘనత నరేంద్రమోదీదని ప్రశంసించారు. నాలుగో సారి కూడా దేశంలో ఎన్‌డీఏ అ?ధికారంలోకి వస్తుందన్నారు.

**డబ్బులు పడ్డాయ్!** సీఎం చంద్రబాబు ప్రకాశం జిల్లా దర్శి పర్యటన ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించి చెక్కులు అందజేసిన అనంతరం ఆయన ప్రసంగం ప్రారంభించారు. ఆ సమయంలో ఒక రైతు సెల్‌లో మెసేజ్ చూసుకొని తన బ్యాంకు ఖాతాలో అన్నదాత సుఖీభవ నగదు జమ అయిందని ఆనందంతో కేరింతలు కొడుతూ చెప్పాడు. సెల్ ఫోన్ పైకెత్తి మెసేజ్ చూపాడు. అందుకు స్పందించిన సీఎం.. ఆనందంగా ఉందా అని అడిగారు. రైతుల కళ్లల్లో ఆనందం చూడటమే తమ ?ధ్యేయమని స్పష్టం చేశారు. డబ్బులు పడిన వెంటనే రైతులు మెసేజ్‌లు చూసుకోవటం చంద్రబాబు గమనించి సెల్ ఫోన్‌ను ఎన్నో రకాలుగా ఉపయోగించుకోవచ్చన్నారు.

**99.98శాతం ఖాతాల్లో సొమ్ము**

సీఎం చంద్రబాబు 'అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్' లబ్ధిదారులకు రూ.3,174.43 కోట్లు విడుదల చేయడంతో గంటల వ్యవధిలోనే 99.98శాతం మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు చేరింది. ఈ పథకానికి అర్హులైన 46.86 లక్షల రైతు కుటుంబాల్లో 44.76 లక్ష ల మంది బ్యాంకు ఖాతాల్లో నగదు జమైంది. 44.75 లక్షల ఖాతాల్లో డబ్బులు పడ్డాయని ఆర్టీజీఎస్ ప్రకటించింది. పీఎం కిసాన్ 20వ విడత నిధులను ప్రధాని మోదీ శనివారం వారాణసీలో విడుదల చేశా రు.

అదే సమయంలో సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టారు. దీంతో ఈ విడత పీఎం కిసాన్ కింద రూ.2వేలు రాగా, అన్నదాత సుఖీభవ కింద రూ.5వేలు జమయ్యాయి. దీంతో రికార్డు స్థాయిలో రైతుకు రూ.7 వేలు అందింది. గత ప్రభుత్వంలో జగన్ 'రైతుభరోసా'కు బటన్ నొక్కిన 10–15 రోజులకు కూడా పడేది కాదని రైతులు గుర్తు చేస్తున్నారు. కాగా, ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 46.86లక్షల మంది లబ్దిదారులను గుర్తించగా, ప్రస్తు తం స్థానిక ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో 'కోడ్' కారణంగా అన్నదాత సుఖీభవ సొమ్ము విడుదలకు బ్రేక్ పడింది. పీఎం కిసాన్‌కి మాత్రమే రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. దీంతో స్థానిక ఎన్నికల కోడ్ సడలించిన తర్వాత ఆయా ప్రాంతాల్లోని సుమా రు లక్ష మంది రైతుల ఖాతాలకు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తామని అధికారులు ప్రకటించారు.

# నువ్వు లేపేస్తా అంటే.. ఇక్కడ ఉన్నది సీబీఎన్

గతంలో తీవ్రవాదులు, ఫ్యాక్షనిస్టులు, సంఘ విద్రోహశక్తులతో పోరాడామని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయ ముసుగులో కొందరు వస్తున్నారని, వారి రాజకీయ ముసుగు తొలగించి నేరస్తులుగానే పరిగణించాలని అన్నారు. ప్రజల కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసం.. కష్టాలు ఉన్నా, ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా 2047 నాటికి దేశంలో ఏపీ ప్రథమస్థానంలో ఉండాలన్న సంకల్పంతో రాత్రింబవళ్లు పనిచేస్తున్నానని, ప్రజలంతా తనకు సహకరించాలని కోరారు. ఇలాంటి సమయంలో రాష్ట్రంలో ఒక రాజకీయ పార్టీ తీరు దారుణంగా ఉందన్నారు. ఆ పార్టీ అధినేత వైఖరిని వివరిస్తూ అలాంటి పార్టీని, అలాంటి నాయకుడిని తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదన్నారు. "అమరావతి మహిళలను బ్రోతల్స్‌గా చిత్రీకరించేలా మాట్లాడిన దానిపై ప్రకాశం జిల్లాలోనే పొదిలిలో క్షమాపణ చెప్పాలని స్థానిక మహిళలు కోరితే వారిపై దాడులు చేశారు. నెల్లూరు జిల్లాలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వ్యక్తిగత జీవితంపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే అంత్యంత దారుణంగా మాట్లాడారు. అదే నేనైతే అలాంటి వ్యక్తిని పిలిచి వార్నింగ్ ఇచ్చి ఇంకొకరు అలా మాట్లాడకుండా చేసేవాడిని. కానీ ఆ పార్టీ అధినేత వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించడాన్ని ప్రజలు గమనించాలి. బంగారుపాళెం వీడియోలను నెల్లూరులో జరిగినట్లు ఫేక్ ప్రచారం చేశారు. గతంలో నేను ఒకసారి ఏమరుపాటుగా ఉంటే బాబాయ్‌పై గొడ్డలి వేటు వేసి మరుటిరోజు సాక్షిలో నారాసుర రక్తచరిత్ర అని రాశారు. ప్రజలంతా ఇలాంటివి గమనించాలి" అని చంద్రబాబు అన్నారు.

# జగన్‌పై తీవ్రంగా మండిపడిన హోంమంత్రి వంగలపూడి అనిత

తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. శనివారం గజపతి నగరం వ్యవసాయ మార్కెట్ యార్డులో 'అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్' తొలి విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ, రైతుల విషయంలో రాజకీయం చేయరాదని హితవు పలికారు. రాజకీయం చేసేందుకు వైసీపీ నాయకులు వ్యవసాయాన్ని అడ్డుపెట్టుకుంటున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాలకు మేలు చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఉద్దేశపూర్వకంగా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యవసాయం అంటే ఎంతో ఇష్టమని, రీసర్వేలో రైతుల ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు సాంకేతికతను వినియోగించుకోవాలని, ప్రక ృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.

## లిక్కర్ స్కామ్‌లో జగన్ లోపలకు వెళ్లడం ఖాయం

లిక్కర్ స్కామ్‌లో మాజీ సీఎం జగన్ త్వరలో లోపలకు వెళ్లడం ఖాయమని విశాఖపట్నం నార్త్ బీజేపీ ఎమ్మెల్యే పి.విషు?కుమార్‌రాజు అన్నారు. గాజువాక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ వికాస్' పథకం మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడారు. 'ఇప్పటి వరకూ బయటపడింది లిక్కర్ సరఫరా చేసిన వారిచ్చిన కమీషన్ మాత్రమే. ఇంకా రూ.12 బాటిల్‌ను రూ.200కు అమ్మిన లెక్కలు తేలాల్సి ఉంది. రూ.100 కోట్ల విలువైన మద్యాన్ని నేరుగా ఫ్యాక్టరీ నుంచి తీసుకొని బయట అమ్మితే రూ.2 వేల కోట్లు వస్తుంది. ఆ స్కామ్ ఎంత పెద్దదో అర్థం చేసుకోవాలి. అదంతా సీబీఐ, ఈడీ, సిట్ తేలుస్తాయి. రాష్ట్ర పురోభివ ృద్ధి కోసం రానున్న ఎన్నికల్లో సైతం జగన్‌కు బుద్ధి చెప్పాలి' అని అన్నారు.



# ఫిబ్రవరి నుంచి థర్మల్ వెలుగులు

**ముమ్మరంగా సాగుతున్న పనులు..** థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ పర్యావరణవేత్తలు జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌లో కేసువేశారు. ఈ కేసుతో పర్యావరణ అనుమతులను కేంద్ర పర్యావరణ సంస్థ నిలిపివేసి, ప్రజాభిప్రాయసేకరణ చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు 2024 ఫిబ్రవరి 20న మరోసారి ప్రజాభిప్రాయసేకరణ చేపట్టి ఆమోదం తీసుకొని ఆ వివరాలనే జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌కు అధికారులు నివేదించారు. అనంతరం గ్రీన్ ట్రైబ్యునల్ కేసును కొట్టివేయడంతో, కేంద్ర పర్యావరణ సంస్థ అదే ఏడాది జూలై 5న అనుమతులు మంజూరుచేసింది. దీంతో అప్పటి నుంచి పనుల వేగం పెరిగింది. రాష్ట్ర ఇంధనశాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి స్వయంగా ప్రతీ వారం అధికారు లు, ఇంజనీర్లతో సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతికి లక్ష్యం విధించడంతో పనుల్లో వేగం పెరిగింది. మొత్తం ఐదు యూనిట్లకు శుక్రవారం నాటికి రెండు యూనిట్లకు సంబంధించి పూర్తి విద్యుదుత్పాదన ప్రక్రియ ప్రారంభమైంది. ఉత్పత్తయ్యే విద్యుత్‌ను గ్రిడ్ కు సైతం అనుసంధానం చేశారు. యూనిట్–4కు సంబంధించి ఇప్పటికే సింక్రనైజేషన్ ప్రక్రియ పూర్తిచేయగా, ఈ నెలాఖరుకు సీవోడీ (కమర్షియల్ ఆపరేషన్ డిక్లరేషన్) ప్రకటిస్తామని వెల్లడించారు. మూడో యూనిట్‌కు సంబంధించి వచ్చే సెప్టెంబరు నెలాఖరు కు సింక్రనైజేషన్ పూర్తిచేసి, అక్టోబరు నెలాఖరుకు సీవోడీ ప్రకటించాలని నిర?యించారు. చివరగా ఐదో యూనిట్‌ను డిసెంబరు నెలాఖరు నాటికి సింక్రనైజేషన్ పూర్తిచేసి, వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరునాటికి సీవోడీ ప్రకటించాలని ఉన్నతస్థాయి సమీక్షలో నిర?యించారు. అదే సమయంలో రైల్వేలైన్ల నిర్మాణం, స్టాక్‌యార్డులు, ఫ్లైయాష్ రవాణా చర్యలు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నవంబరు నెలాఖరునాటికి ప్లాంటు వద్ద రైల్వే యార్డుల పనుల పూర్తికి ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా ప్లాంట్ అధికారులు, సిబ్బంది నివాసాలకు ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిపనకు డిప్యూటీ సీఎం భట్టి భూమిపూజ చేశారు. దీన్ని 2027 నవంబరు నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు.

**పంద్రాగస్టులోగా ఉద్యోగాలు** జాతి ప్రయోజనాలు, రాష్ట్ర ప్రగతి కోసం తరతరాలుగా కుటుంబాలకు ఆదరువైన భూములు ఇచ్చిన త్యాగధనులను ప్రభుత్వం గుర్తిస్తుందని, వారి కుటుంబాలకు అర్హతల మేరకు ప్లాంటులో ఉద్యోగాలిచ్చేందుకు కార్యాచరణ చేపట్టామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క శుక్రవారం మరోమారు ఉదౌటించారు. అందులో భాగంగా ఇప్పటికే 112 మందికి ఉద్యోగాలిచ్చామని, మిగిలిన నిర్వాసితుల కుటుంబీకులందరికీ పంద్రాగస్టులోగా ఉద్యోగాలివ్వాలని జెన్‌కో ఉన్నతాధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు ఉద్యోగాలిచ్చే అంశంపై ఇక్కడి నుంచే ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలివ్వడంపై మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ హర్షం వ్యక్తం చేయడంతో పాటు, అధికారులు ఈ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని కోరారు. ఈ ప్రకటన నిర్వాసితులకు ఊరట కలిగింది. ప్లాంటు కోసం సేకరించిన 4,676 ఎకరాల భూమికి సంబంధించి 573 మందికి ఉద్యోగ కార్డులు ఇచ్చారు. వీరిలో ఇళ్లు సైతం కోల్పోయిన కుటుంబాలకు సంబంధించి ఇప్పటికే 112 మందికి ఉద్యోగాలు ఇవ్వగా, ఇళ్లు కోల్పోయినవారిలో ఉద్యోగార్హత కలిగిన మరో 21 మందికి, నిర్వాసితులు 440 మందికి కలిపి మొత్తం 473 మందికి ఈ ఆగస్టు 15లోగా ఉద్యోగాలిస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. దీంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అదే సమయంలో పవర్‌ప్లాంటులో అటవీహక్కులు కలిగిన భూములు కోల్పోయిన మరో 290 కుటుంబాలకు సైతం ఉద్యోగావ అకాశాలు కల్పించాలని నిర్వాసితులు కోరుతున్నారు. అదేవిధంగా పెండింగ్ పరిహారాలు, ప్లాంట్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన కపూర్‌తండా, మోదుగులకుంటతండాలకు చెందిన గిరిజన కుటుంబాలకు ఏర్పాటు చేసిన ఆర్‌అండ్‌ఆర్ (పునరావాస పునర్నిర్మాణ కేంద్రం) సెంటర్లలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కూడా ద ృష్టి సారించి పనులన్నీ పూర్తిచేయించాలని అధికారులను మంత్రులు ఆదేశించారు.

**అత్యవసరమైతే 30శాతం విదేశీ బొగ్గు** యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ పనులు ప్రారంభించినప్పుడు 50శాతం విదేశీబొగ్గు, మరో 50శాతం స్వదేశీ బొగ్గుతో ప్లాంట్ నిర్వహిస్తామని ప్రభుత్వం పేర్కొంది. అనంతర కాలంలో మొత్తం స్వదేశీ బొగ్గుతోనే నిర్వహిస్తామని, తప్పనిపరిస్థితి ఎదురైతే, ఏదైనా ప్రత్యేక సందరరేలో 30శాతం మేర విదేశీ బొగ్గును వినియోగించే ప్రయత్నం చేస్తామని తాజాగా ప్రభుత్వం ప్రకటించింది.

# అన్నీ తానే.. అంతా తందానే!

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం కమిషన్ పలు అంశాలను ఎత్తిచూపింది. ప్రాజెక్టు నిర్మాణంలో పాలన పరమైన, ఆర్థిక అవకతవకలు జరిగాయని, నిర్మాణానికి సరైన ప్లానింగ్ లేదని, డిజైన్లోనూ లోపాలున్నాయని స్పష్టం చేసింది. నిర్మాణంలో లోపాలు ఉండడమే కాకుండా నిర్వహణ పూర్తిగా లోపించిందని తేల్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి కిందిస్థాయి ఇంజనీర్ వరకూ ఎవరెవరు ఏ స్థాయిలో బాధ్యులో కూడా తేల్చి చెప్పింది. ప్రాజెక్టు నిర్మాణంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా జోక్యం చేసుకున్నారని, విధివిధానాలను తుంగలో తొక్కారని, ఫలితంగా భారీగా ప్రజాధనంతోపాటు బ్యారేజీలూ కుంగుబాటుకు గురయ్యాయని పేర్కొన్నారు

**కేసీఆర్, హరీశ్‌లదే నిర్ణయం** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీలు నిర్మించాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, సాగునీటి శాఖ మంత్రి హరీశ్ రావు సొంతంగా తీసుకున్నారని, అది వారి వ్యక్తిగత నిర?యమని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి లాంఛనంగా ఎటువంటి నిర?యం లేదని స్పష్టం చేసింది. బ్యారేజీల నిర్మాణానికి 2016 జూలై/ఆగస్టులో నిర్మాణ సంస్థతో ఒప్పందం జరిగిందని, కానీ, వ్యాప్కోసతో సంప్రదింపులు జరపకుండా 2016 అక్టోబరు 22న హైపవర్ కమిటీ నిర?యం పేరుతో బ్యారేజీల నిర్మాణ ప్రదేశాలను మార్చారని తెలిపింది. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణ ప్రతిపాదనను నిపుణుల కమిటీ నిర్ద్వంద్వంగా తిరస్కరించిందని, ప్రత్యామ్నాయంగా వేమనపల్లిని సూచించిందని, కేసీఆర్, హరీశ్ రావులు ఉద్దేశపూర్వకంగానే దానిని పట్టించుకోలేదని, పూర్తిగా పక్కనపడేశారని తప్పుబట్టింది. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదనేది సాకుగా చూపారని, కానీ, ఆ వాదనలో నిజాయితీ, చిత్తశుద్ధి కనిపించడం లేదని పేర్కొంది. మూడు బ్యారేజీల నిర్మాణానికి ప్రాథమికంగా పాలనపరమైన అనుమతులు తీసుకున్నారని, ఇందుకు జీవోలు 231, 232, 233 జారీ చేశారని, కానీ, వాటిని క్యాబినెట్ ముందు ఉంచలేదని, మంత్రివర్గ ఆమోదం తీసుకోలేదని, ఇది ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు ఖర్చు రూ.71,436 కోట్లని ప్రధాన మంత్రికి 21.2.2016న అప్పటి సీఎం రాసిన లేఖలో పేర్కొన్నారని, విచిత్రం ఏమిటంటే, అప్పటికి వ్యాప్కోస్ తుది డీపీఆర్‌ను ప్రభుత్వానికి సమర్పించలేదని తప్పుబట్టింది. అలాగే, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టు ప్రదేశాన్ని తరలించవద్దన్న నిపుణుల కమిటీ సూచనను అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ఉద్దేశపూర్వకంగానే పట్టించుకోలేదని, ఎటువంటి జవాబుదారీతనం లేకుండా అధికారులకు మౌఖిక ఆదేశాలు ఇచ్చారని, పాలన ప్రక్రియను తుంగలో తొక్కారని తప్పుబట్టింది. ఇక, కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని ఆర్థికంగా సంరక్షించడంలో అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని నివేదిక తప్పుబట్టింది. ఆర్థిక జవాబుదారీతనం తన బాధ్యత కాదనుకున్నారని, ఆర్థిక శాఖ కూడా కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు లిమిటెడ్ (కేఐపీసీఎల్)లో భాగమైనా, దానిని పూర్తిగా ఆ సంస్థ మీదకే తోసేశారని స్పష్టం చేసింది.

**రెండుసార్లు అంచనాల సవరణ** బ్యారేజీల నిర్మాణం, నిర్వహణ టర్న్‌కీ పద్ధతిలో జరగాలని కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) సూచించగా.. గంపగుత్త (లంప్సమ్) పద్ధతిలో నిర్మాణ సంస్థలకు పనులు కట్టబెట్టారని నివేదిక తప్పుబట్టింది. ప్రాజెక్టు అంచనాలను భారీగా పెంచేశారని పేర్కొంది. తొలుత ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.38,500 కోట్లు కాగా.. ఆ తర్వాత దానిని రూ.71,436 కోట్లకుబీ చివరికి రూ.1,10,248.48 కోట్లకు పెంచేశారని పేర్కొంది. నిర్మాణ సంస్థలకు అనుచితంగా లబ్ధి చేకూర్చడానికి రెండు దఫాలుగా అంచనాలను సవరించారని తప్పుపట్టింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీ స్థలాలను మార్చారని, ఆ పేరిట బ్యారేజీల పొడవు, ఫ్లడ్ బ్యాంకులు, డిజైన్లలో మార్పులు చేశారని నివేదిక పేర్కొంది. వాటిని అడ్డం పెట్టుకుని ప్రాజెక్టు వ్యయాలను ఇబ్బడిముబ్బడిగా పెంచేశారని తప్పుబట్టింది. నిర్మాణ సంస్థలకు అనుచితంగా లబ్ధి చేకూర్చడానికి దురుద్దేశంతోనే ఈ నిర?యాలన్నీ తీసుకున్నారని, ప్రభుత్వ ఖజానా నుంచి నిధులను తప్పుదారి పట్టించారని తప్పుబట్టింది. మేడిగడ్డ నిర్మాణం పూర్తి కాకుండానే పూర్తయినట్లు నిర్మాణ సంస్థకు ధ్రువీకరణ పత్రం ఇచ్చారని, బ్యారేజీల్లో లోపాలు బయటపడినా.. లీకేజీలు కనిపించినా పట్టించుకోకుండా వీటిని జారీ చేయడాన్ని నివేదిక తప్పుబట్టింది. నిజానికి, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి జీవనాడి అని, కానీ, పాలనలో, ప్లానింగ్‌లో, సాంకేతిక, ఆర్థిక క్రమశిక్షణలో సుస్పష్ట నిర్లక్ష్యంతో భారీ ఎత్తున ప్రజా ధనం వ ృథా కావడానికి కారణమయ్యారని తప్పుబట్టింది. ఎవరికి వారు వ్యక్తిగత నిర?యాలకు తోడు రాజకీయ నాయకత్వం అనవసర జోక్యం ఇందుకు ప్రధాన కారణమని తప్పుబట్టింది.

**బ్యారేజీల్లో నీటి నిల్వ నిర్ణయం కేసీఆర్‌దే** బ్యారేజీలను నీటిని మళ్లించడానికే కట్టాలని, నిల్వ చేయడానికి కాదని, కానీ, బ్యారేజీల్లో నిత్యం నీటిని పూర్తి సామర్థ్యంతో నిల్వ చేయాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారని, బ్యారేజీలు విఫలం కావడానికి ఇది ప్రధాన కారణమని నివేదిక తేల్చి చెప్పింది. బ్యారేజీలను 2019లో ప్రారంభించారని, మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాకు 2023 అక్టోబరు 21న కుంగిందని, ప్రారంభం నుంచి అప్పటి వరకూ వాటి నిర్వహణ (ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్) పనులు చేయలేదని నివేదిక తప్పుబట్టింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీలు బయటపడేదాకా ఈ పనులు చేయలేదని, వానాకాలానికి ముందు, తర్వాత బ్యారేజీలు ఏ విధంగా ఉన్నాయనే నివేదికలు కూడా సిద్ధం చేయలేదని తెలిపింది. బ్యారే జీల డిజైన్‌ను తెలియాడే విధంగా (పర్మియబుల్ ఫౌండేషన్)తో చేసి, వాటిని రిజర్వాయర్లుగా వినియోగించారని, నియమావళికి ఇది విరుద్ధమని తేల్చి చెప్పింది. ఇక, బ్యాక్ వాటర్ అధ్యయనాలు, టెయిల్ వాటర్ రేటింగ్ కర్వ్‌లు, జీ–డీ కర్వ్‌లు, జియో ఫిజికల్ పరీక్షలేవీ చేయకుండా అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం చేపట్టారని తప్పుబట్టింది. బ్యారేజీల డిజైన్లు తయారు చేసే ముందు నమూనా అధ్యయనాలు జరగాల్సి ఉందని, కానీ, అవేవీ చేయకుండానే డిజైన్లు చేశారని పేర్కొంది. నిర్మాణంలో నాణ్యత లోపించిందని, థర్డ్ పార్టీతో పరిశీలన చేయించలేదని పేర్కొంది. ప్రాజెక్టు ప్రారంభించిన తర్వాత 2019లో తొలిసారి వరదలు వచ్చాయని, అదే ఏడాది నవంబరులో గేట్లు మూశారని, అప్పుడు దిగువ భాగం (డౌన్ స్ట్రీమ్)లో రక్షణ వ్యవస్థలన్నీ తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఆఫ్రాన్లు దెబ్బతినడం, సిమెంట్ కాంక్రీట్ బ్లాకులు చెల్లాచెదురయ్యాయని, నాలుగేళ్లపాటు ఓ అండ్ ఎం పనులు చేయకపోవడమే ఇందుకు కారణమని స్పష్టం చేసింది. జాతీయ ఆనకట్టల భద్రత చట్టం–2021 ప్రకారం వరదకు ముందు, తర్వాత బ్యారేజీల పరిస్థితిపై నివేదికలు సమర్పించాల్సి ఉంటుందని, వాటిని తెప్పించుకునే బాధ్యత ఈఎన్‌సీ (ఓ అండ్ ఎం– డ్యామ్ సేఫ్టీ )దేనని, ఆయన ఈ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించలేదని తప్పుబట్టింది. మేడిగడ్డ నిర్మాణ సంస్థతో అధికారులు కుమ్మక్కై భారీ మొత్తంలో ప్రజాధనం దోచుకోవడానికి దురుద్దేశపూర్వకంగా వ్యవహరించారని కమిషన్ తప్పుపట్టింది. బ్యారేజీలపై వ్యాప్కోస్ నివేదికను పక్కనపెట్టినందున.. ఆ సంస్థకు చెల్లించిన రూ.6.77 కోట్లను బాధ్యులైన అధికారుల నుంచి రికవరీ చేయాలని కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ లోపాలు సరిచేయడం, మరమ్మతులు చేయాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలదేనని తేల్చిచెప్పింది.

**కమిషన్ ముందు తప్పుడు సాక్ష్యాలు** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీలు కట్టాలని తొలుత నిర?యం తీసుకున్నాకే.. ఆయా చోట్ల బ్యారేజీలు కట్టడానికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సిద్ధం చేసే బాధ్యతను వ్యాప్కోసకు అప్పగించారని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ నిర్ధారించింది. వ్యాప్కోస్ నివేదిక ఆధారంగా బ్యారేజీలు కట్టామని కేసీఆర్, హరీశ్ రావు కమిషన్ ముందు తప్పుడు సాక్ష్యాలు ఇచ్చారని పేర్కొంది.

**త్రిసభ్య కమిటీతో నేడు మంత్రి సమీక్ష** కాళేశ్వరం బ్యారేజీలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికపై అధ్యయనం చేసి, నివేదిక సారాంశం (జిస్ట్)ను సిద్ధం చేయడానికి వీలుగా వేసిన త్రిసభ్య కమిటీతో ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశం కానున్నారు. నీటి పారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్, న్యాయ శాఖ కార్యద ర్శి రెండ్ల తిరుపతి సభ్యులుగా ఈ కమిటీని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ కమిటీ నివేదిక ను అసాంతం పరిశీలించి... సారాంశం (జిస్ట్) సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించగా శనివారం కమిటీ సమావేశమై ముసాయిదాను తయారు చేసింది.

**నివేదికపై రేపే క్యాబినెట్ భేటీ** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 4న జరగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని ఆరో అంతస్తులో గల క్యాబినెట్ మీటింగ్ హాల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుంది. అందువల్ల అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామక ృషా?రావు శనివారం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టు నివేదికపై చర్చించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రూపొందించిన నివేదికను రెండు రోజుల క్రితం జస్టిస్ పీసీ ఘోష్ ప్రభుత్వానికి అందజేసిన విషయం తెలిసిందే. ఈ నివేదికలోని అంశాలను రాష్ట్ర మంత్రిమండలి కూలంకుషంగా చర్చించనుంది. తదుపరి దీన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశముంది. నివేదికపై ఎలా ముందుకు వెళ్లాలన్నదానిపై అసెంబ్లీలో చర్చించి, ఆమోదం పొందవచ్చని తెలుస్తోంది. ఈ నివేదికతో పాటు ఇతర అంశాలూ క్యాబినెట్ భేటీలో చర్చకు రానున్నాయని సమాచారం.



# స్నేహితుల దినోత్సవం

## శ్రీకృష్ణ కు చేల స్నేహబంధం అజరామరం









**పల్లె వెలుగు నంద్యాల. (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలో సిల్వర్ ఓక్స్ బాలాకాడమీ రవీంద్ర హైస్కూల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం నాడు జరుపుకొను స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపాల్ మాధవి లత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్నేహానికి ఎల్లలంటూ ఏమీ లేవు ఎవరికైనా గొప్ప స్నేహితులు ఉంటే అంత మించిన ఆస్తి మరొకటి లేదని చెప్పవచ్చు పురాణ ఇతిహాసాల విషయానికొస్తే మహాభారతంలో కరు?డు- దుర్యోధనులు, శ్రీక ృష?- కుచేలులు, రామాయణంలో శ్రీరామ- సుగ్రీవుల స్నేహం నీటి తరం స్నేహితులకు ఇప్పటికీ ఆదర్శమే. మనకు ఎవరెవరు అమ్మానాన్నలకి ఉండాలో ఆ దేవుడే పై లోకంలో నిర?యిస్తాడని కానీ స్నేహితులను ఎంపిక చేసుకునే అవకాశం మనకు మాత్రమే ఉంటుంది.అమ్మానాన్నల తర్వాత అంతటి ఆత్మీయతను పంచే పదం స్నేహమే.... మనుషులకు స్నేహం అన్నది దేవుడు ఇచ్చిన గొప్ప వరం.కురుక్షేత్ర యుద్ధ సమయంలో దుర్యోధనుడు రాత్రిపూట యుద్ధం చేయమని కోరుతాడు. రాత్రిపూట యుద్ధం చేయడం ధర్మం కాదు కానీ స్నేహితుడు కోరాడని చెప్పి కరు?డు ధర్మాన్ని లెక్క చేయలేదు అది వారిద్దరి మధ్య ఉన్న స్నేహబంధానికి చక్కని ఉదాహరణ. శ్రీక ృష? కుచేలులు సాందీప మహర్షి ఆశ్రమంలో విద్యాభ్యాసం చేశారు అయితే శ్రీక ృష?డు యాదవ వంశ రాజు కనుక తమ రాజ్యాన్ని పరిపాలిస్తుంటాడు మరోవైపు కుచేలుడు కటిక పేదరికంతో అలమటిస్తుంటాడు అయితే శ్రీ క ృష?డు తన స్నేహితుడైనప్పటికీ తనను ఆదరిస్తాడో లేదో అన్న సందేహం కుచేలుడి లో ఉంటుంది. ధైర్యం చేసి తన చిన్ననాటి స్నేహితుడు క ృష?ని వద్దకు వెళ్తాడు దీంతో కుచేలుడి జీవితమే మారిపోతుంది. కటిక పేదరికం అనుభవించిన కుచేలుడు అష్టైశ్వర్యాలతో తులతూగూతారు. శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులై సీజన్ వెతకడంలో విశేష ప్రయత్నం చేసి శ్రీరాముని సహాయం చేసి తమ స్నేహాన్ని నిలబెట్టుకుంటాడు. పురాణాల్లో ఎంతోమంది ఇలాంటి గొప్ప స్నేహితులు ఉన్నా మనకు కర? దుర్యోధనులు క ృష?కుచేలుల శ్రీరామ సుగ్రీవుల పేర్లే ఎక్కువగా వినిపిస్తాయి. ఎందుకంటే వారి స్నేహం అనన్య సామాన్యమైంది. స్నేహితుడు కోసం ఏమైనా చేసే చేయగలిగే వ్యక్తిత్వం వారిది. అందుకనే వారి స్నేహాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుంటాము ఇక మంచి స్నేహం ఎప్పటికీ ఒక వ్యక్తి వికాసానికి మార్గం చూస్తుంది మిత్రుడు తోడుగా ఉంటే ఆయుధం అవసరం లేదని ఇంతటి ధైర్యాన్ని స్నేహితులు మనకు ఇస్తారని ప్రతి వ్యక్తి జీవితంలోనూ స్నేహితుడికి ముఖ్యపాత్రగా ఉంటుంది అందుకని జీవించి ఉన్నంతకాలం మన స్నేహం చిరకాలం కొనసాగాలా చూసుకోవాలని.... కాబట్టి స్నేహం జిందాబాద్ అని హ్యాపీ ఫ్రెండ్షిప్ డే సందఠరేగా స్నేహం యొక్క గొప్పతనాన్ని కొనియాడారు.

**స్నేహమంటే ఇదేరా.... బాలాకాడమీ రవీంద్ర హై స్కూల్,**

నంద్యాల పట్టణంలో సిల్వర్ ఓక్స్ బాలాకాడమీ రవీంద్ర హైస్కూల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం నాడు జరుపుకొను స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ సార్ గారు మరియు ప్రిన్సిపాల్ మాధవి లత గారు విద్యార్థులలో స్నేహభక్తి భావాలను పెంపొందిస్తూ స్నేహానికి జాతి, మత, కుల, వర్గ భేదాలు ఉండవని మనుషులు వేరైనా ప్రాణం ఒకటే అని మహాభారతంలోని శ్రీక ృష? కుచేలుల స్నేహాన్ని గుర్తుచేసి స్నేహం యొక్క గొప్పతనాన్ని స్నేహం యొక్క విలువలను విద్యార్థులకు తెలియజేశారు.

# మానవత్వానికి మరో రూపం రక్తదానం

### రక్తదానంపై అపోహలు వీడాలి వి.విజయ్ కుమార్,యుజెఫ్ వ్యవస్థాపక సభ్యులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరం,32వ వార్డ్,ముజఫర్ నగర్ కు చెందిన ఒక వ్యక్తి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు.అతనికి ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు.అయితే ఆ వ్యక్తికి రక్తం తక్కువ ఉండడం వల్ల రక్తం అవసరం అయింది.ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు,%ఖజీఫీ% వ్యవస్థాపక సభ్యులు వి.విజయ్ కుమార్ కు సమాచారం తెలియచేశారు.దీంతో మానవతా ద ృక్పథంతో విజయ్ కుమార్ స్పందించి, శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు.అనంతరం రక్తదానం చేసిన విజయ్ కుమార్ ను రోగి కుటుంబ సభ్యులు మనసూర్తిగా క ృతజ్ఞతలు తెలియచేశారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ...సమాజం నాగరికతలో ఎంతో అభివ ృద్ధి చెందుతుంది.కానీ మానవత్వంలో వెనకబడుతుంది. ఎక్కడో ఒక చోట మాత్రమే కనిపిస్తుంది. మనిషిలో మొదటగా మానవత్వం పెరిగితేనే సమాజం అభివ ృద్ధి చెందుతుందని అన్నారు.మనిషికి ఆపద కలిగినపుడు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరు స్వీకరించాలని అన్నారు. ఎన్ని ఆస్తులు,అంతస్తులు ఉన్న ప్రతి మనిషికి ఏదో ఒక రోజు రక్తం అవసరం అవుతుందన్నారు.అలాంటి సమయంలో ఇతరులపై నేటికీ ఆధారపడాల్సి వస్తుంది అన్నారు. రక్తదానంపై అపోహలు విడాలి.రక్తం ఇవ్వడం వల్ల తమ శరీరంలో కొత్త రోగాలు వస్తాయి అనే అపోహతో చాలా మంది ఇతరులకు రక్తం ఇవ్వడంలో ముందుకురాకపోవడం జరుగుతుంది. ఇది సరి కాదన్నారు. మనిషి శరీరమైన, ఒక వాహనమైన రెండు ఒక్కటే అన్నారు. ఒక వాహనంలో ఇంజిన్ ఆయిల్ ను ఎలాగైతే మార్చుకుంటామో,అలాగే మనిషి శరీరంలో కూడా కొత్త రక్తం వచ్చేలా అవకాశం కల్పించాలని సూచించారు.అందుకు ఆపద సమయంలో ఇతరులకు రక్తదానం చేయడం ద్వారా కొత్త రక్తం సరఫరా అవుతుందని పేర్కొన్నారు.కొత్త రక్తం సరఫరా అవుతున్న శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. కావున ఇప్పటికైనా ఎక్కడికక్కడ కుటుంబ సభ్యులు,స్నేహితులు తమ రక్తం యొక్క గ్రూప్ తెలుసుకోవాలి.ఆపద సమయంలో సాటిమనిషికి ధైర్యంగా రక్తదానం చేసేలా మార్పు చెందాలని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. తదనంతరం రక్తదానం చేసిన విజయ్ కుమార్ ను %ఖజీఫీ% జిల్లా నాయకులు, సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఎమ్మిగనూరు ప్రైవేట్ స్కూళ్ళు విచారణకు పారిపోయిన ఎమ్మిగనూరు ఎంఈఓ ఆంజి నేయులు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 2** జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు మద్రి ఆదాము మాదిగ ఆధ్వర్యంలో నేడు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు టౌన్ ఎంఈఓ ఆఫీస్ నందు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ,ఆదోని డిప్యూటీ %ణజుూ% వెంకట రమణారెడ్డి ఎమ్మిగనూరు ప్రవేట్ స్కూల్లో అధిక ఫీజులు, ఫీజ్ స్ట్రక్చర్ బోర్డులు,ఆర్టీఈ,మౌలిక వసతులు ఏర్పాటు చేయకుండా తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న భాష్యం, నారాయణ,గుడ్ షేప్పర్డ్,బ్లాజం కిడ్స్, గుడ్ బేస్, శ్రీ చైతన్య లలో విచారణ చేపట్టడానికి వస్తే ఎమ్మిగనూరు ఎంఈఓ ఆంజినేయులు ఈ ప్రైవేట్ స్కూళ్లకు కొమ్ముకాస్తున్నందుకు విచారణలో హాజరు కాలేక పారిపోవడం జరిగింది. తూతూ మంత్రంగానే కేవలం భాష్యం స్కూల్ మాత్రమే విచారణ చేపట్టగా ఆర్ టి ఈ అధిక ఫీజులు ఫీజ్ స్ట్రక్చర్ బోర్డులు ఎటువంటివి ఏర్పాటు చేయడం లేదని నిరూపణ కావడం జరిగింది.తక్షణమే భాష్యం స్కూల్ కి, నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని వట్టి మాటలు చెప్పి చేతులు దులుపుకున్నారు ఎమ్మిగనూరులో మిగతా ప్రవేట్ స్కూల్ అన్నింటి పై తనిఖీ,విచారణలు చేసి చర్యలు తీసుకునేంతవరకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం పోరాడుతుందని మాట్లాడి, త్వరలో డిప్యూటీ డిఈఓ సమగ్ర విచారణ మరొకసారి జరపకపోతే, పై అధికారులుకు ఫిర్యాదు చేస్తామని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ మహిళా అధ్యక్షురాలు కదిరికోట పద్మక్కజై భీమ్ ఎమ్మార్పీఎస్ టౌన్ ఇంచార్జి కదిరికోట రాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్నపోతప్ప, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు ఆదాం, జై భీమ్ ఎంఆర్పిఎస్ ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి కందనాతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల నుండి విద్యుత్ ఆర్థిక నిలువ దోపిడి ఆపాలి

**ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని**

**ఆగస్టు 5వ తేదీ విద్యుత్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి**

**రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపు**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 2** సిఐటియు కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మార్ట్ మీటర్ల రద్దుకై రౌండ్ టేబుల్ సమావేశం %ఖప్రూా% ఆఫీసు నందు %ఖప్రూా% మండల ప్రధాన కార్యదర్శి %టా%.తిమ్మన్న అధ్యక్షతన జరిగింది, ఈ సందఠరేగా వక్తలు జిల్లా అధ్యక్షులు ఎస్ దేవసహాయం, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు సి గోవిందు, బి రాముడు మీరు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం ఆదాని కంపెనీతో స్మార్ట్ మీటర్లు ఒప్పందం చేసుకునే 9సార్లు కరెంటు చార్జీలు పెంచి 32 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేసిందని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం కరెంట్ చార్జీలు పెంచబోమని స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని హామీలు ఇచ్చారు ప్రభుత్వం వచ్చాక ఆదాని కంపెనీతో కుమ్మక్కై 13 నెలలు కావస్తున్న విద్యుత్ చార్జీలు తగ్గించలేదని సర్దుబాటు చార్జీలు 15వేల 485 కోట్లు కూటమి ప్రభుత్వం వసూలు చేసిందని ఆరోపించారు మళ్లీ అదనంగా 3000 కోట్ల రూపాయలు ప్రజలపై వసూలు చేస్తున్నారు కరెంటు చార్జీలు తగ్గించ గా పోగా ఆదాని సమస్తతో కుదుర్చుకున్న స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలు ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని తెలిపారు సెలోఫోన్ తరహాలో ముందుగా డబ్బు చెల్లించి రీచార్జ్ చేయించుకోవాలి ఈ పద్ధతిని కూటమి ప్రభుత్వం చాలా విచారకరమన్నారు ఉదయం ఒక రేటు మధ్యాహ్నం ఒకరేటు రాత్రి ఒక రేటు ఎండాకాలం ఒకరేటు చలికాలం ఒకరేటు ఈ పద్ధతిని కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని ప్రజాసంఘ నాయకులు డిమాండ్ చేశారు మోడీ ఆదేశాలకు లొంగి వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను 1,750 కోట్లు లంచాలు ఇచ్చి ఒప్పందం చేసుకున్నారని అమెరికా కోర్టులో సాక్షాతారాలతో కేసు నమోదు అయినదని తెలిపారు ప్రస్తుత కూటమి మంత్రి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హైకోర్టులో వేసిన కేసును ఎందుకు విత్ విత్ డ్రా చేసుకున్నారని ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నించారు తక్షణమే ఈ విద్యుత్ ఒప్పందాలపై సుప్రీంకోర్టు అయిన జడ్జితో విచారణ జరి పించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఆదాని స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని పెట్టిన తొలగించాలని ట్రూ ఆఫ్ చార్జీలను ఇంధన సర్దుబాటు చార్జీలను పూర్తిగా రద్దు చేయాలని అదనపు చార్జీలను ప్రభుత్వమే భరించాలని ప్రజలు చెల్లించిన అధిక రుసుమును తిరిగి వారికి జమ చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఈ డిమాండ్లపై ఆగస్టు 5వ తారీఖున విద్యుత్ కార్యాలయం నందు ముట్టడిని ప్రజలు వ్యాపారస్తులు రైతులు కార్మికులు చేతి వ ృత్తిదారులు ఈ ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజా వేదిక నాయకులు పిలుపునిచ్చారు అనంతరం ఎమ్మిగనూరు మండలం ప్రజా వేదిక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది, ప్రజాసంఘాల నాయకులు సి హనుమంతు, అబ్దుల్లా, నరసయ్య, ప్రసాదు, రాజు, అనీఫ్, చాంద్ బాషా, బాలరాజు, చిన్ని ప్రసాదు, ఆంతోనే, ఏసీ దేవదానం, మాల నరసన్న, డివైఎఫ్ఐ సురేష్, చేనేత కాలప్ప, జయన్న, కెవిపిఎస్ నాయకులు, రాజా రమేష్ , చిన్నప్ప, ఆనందు, సో గునూరు రాముడు, రంగన్న , మెకానిక్ రాజు, గుంటప్ప తదితరులు ప్రజాసంఘాల నాయకులు ప్రసంగించారు.




## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు లబ్దిదారునికి అందజేశారు...కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం సుంకేసుల గ్రామానికి చెందిన కురువ శ్రీనివాసులు ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందారు... ఎంపీ నాగరాజు సిఫార్సు తో బాధితుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.1,42,744 మంజూరు అయ్యాయి..ఈ మేరకు ఎంపీ నగరంలోని తన కార్యాలయంలో లబ్దిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమనికి కూటమి ప్రభుత్వం పాటు పడుతుందన్నారు...సీఎం సహాయనిధి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు...

## కొత్త లక్ష వితంతు పెన్షన్లు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు .

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** రాష్ట్ర వ్యాప్తంగా కొత్త లక్ష వితంతు పెన్షన్లు మంజూరు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అండగా నిలువడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి గ్రామాల్లో కొత్తగా మంజూరు అయిన పెన్షన్లను లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి అర్హులైన వారికి భరోసా ఇచ్చారని, ఈ నెల ఆగస్టు నుంచే మంజూరు అయిన కొత్త పెన్షన్లు పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి గ్రామాల్లో అర్హులకు అందజేశామన్నారు.

## తెలుగుదేశం పార్టీ వాళ్లకు మాత్రమే యూరియా ఇస్తాం.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** గోస్పాడు మండలం సంబవరం గ్రామంలో గ్రామ సచివాలయంలో రైతులకు అందించవలసిన ఎరువులు ఇవ్వకుండా టిడిపి నాయకుడు దూదేకుల వెంకటరమణ (ఫీల్డ్ అసిస్టెంట్) సచివాలయంలో అధికారుల పక్కన తిష్ట వేసి తెలుగుదేశం పార్టీ వాళ్లకు మాత్రమే యూరియాను అందిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . అధికారులు వెంటనే స్పందించి ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించాలని రైతులు కోరుతున్నారు.

## అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ మొదటి విడతలు చెక్కు పంపిణీ




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 2** ఎమ్మిగనూరు మండలంలోని బనవాసి క ృషి విజ్ఞాన కేంద్రంలో అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్, సబ్ కలెక్టర్, వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు. 1. ఎమ్మిగనూరు మండలంలో 13,445 మంది రైతుల ఖాతాల్లో రూ.9.03 కోట్లు జమ2. గోనెగండ్ల మండలంలో 11,934 మంది రైతుల ఖాతాల్లో రూ.8.30 కోట్లు జమ3. నందవరం మండలంలో 12,939 మంది రైతుల ఖాతాల్లో రూ.8.71 కోట్లు జమ 4. నియోజకవర్గవ్యాప్తంగా మొత్తం 38,318 మందికి రూ.26.04 కోట్ల సాయం ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కే మల్లయ్య , అగ్రికల్చర్ ఏడి ఏవో శంకర్, రైతులు పాల్గొన్నారు




## షోరూం వద్దే రిజిస్ట్రేషన్

కొత్తగా వాహనం కొనుగోలు చేస్తున్నారా! అయితే రిజిస్ట్రేషన్ కోసం ఇకపై స్లాట్ బుక్ చేసుకోవాల్సిన అవసరం లేదు. స్లాట్ కోసం రోజుల తరబడి నిరీక్షించాల్సిన అవసరం అసలే లేదు. వాహనం కొనుగోలు చేసిన వెంటనే అక్కడికక్కడే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని రవాణా శాఖ కల్పించబోతోంది. వాహన డీలర్ (షోరూం) వద్దనే అవసరమైన రుసుమును ప్రభుత్వానికి ఆన్లైన్లో చెల్లించి సులువుగా రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించనుంది. డీలర్ వద్ద రిజిస్ట్రేషన్ పూర్తయిన అనంతరం శాశ్వత రిజిస్ట్రేషన్ (పీఆర్) స్మార్ట్ కార్డు ప్రస్తుతం అందిస్తున్న తరహాలోనే.. పోస్టల్లో నేరుగా వాహనదారుడి ఇంటికి వస్తుంది. దీంతో.. రవాణా శాఖ కార్యాలయంలో సిబ్బంది కొరత, రోజురోజుకూ పెరుగుతున్న నూతన వాహనాల సంఖ్య నేపథ్యంలో అటు అధికారులు, సిబ్బందికి, ఇటు వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఫుల్స్టాప్ పడనుంది. అంతేకాదు.. వాహనాల రిజిస్ట్రేషన్ సమయంలో ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయాల వద్ద కొనసాగుతున్న దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట పడనుంది. మూడో వ్యక్తి ప్రమేయం లేకుండానే వాహనదారులకు సేవలు అందనున్నాయి. ఎటువంటి ఇబ్బంది లేకుండా సులువుగా, తక్షణమే వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యే ఈ నూతన విధానం అమలుపై రవాణా శాఖ కసరత్తు పూర్తి

# అధిక దిగుబడులను లాభాలను పొందండి అగ్రిటెక్

## జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ కె కిరణ్ కుమార్

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, కోసిగి మండలంలోని వెంకటాపురం,అనుమాపురం గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శశిధర్ జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు %ూూవీ% లింగన్న, %ూూ% సోమన్న, %ఖీూ% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.




# బిఎస్ఎన్ఎల్ నుండి ఆజాది కా ఆఫర్ రూ.1కే , 30 రోజులు పాటు ప్రతిరోజు 2 జిబి డేటా ఉచిత కాల్స్ మరియు ఉచిత సిమ్.

## జి రమేష్, ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆత్మనిర్భర భారత్ లో భాగంగా బిఎస్ఎన్ఎల్ పూర్తి స్వదేశీ సాంకేతికతతో 4జి సేవలను దేశవ్యాప్తంగా ప్రారంభించి మంచి లాభములతో ముందుకెళు ్తన్నది. స్వతంత్ర దినోత్సవం మాసం అయిన ఆగస్టు నెలలో బిఎస్ఎన్ఎల్ ఆజాద్ కా ఆఫర్ ను ప్రవేశపెట్టినది . ఈ నెలలో ఎవరైనా కొత్త సిమ్ ను బిఎస్ఎన్ఎల్ నుండి పూర్తి ఉచితంగా పొంది రూ 1/కే , 30 రోజులపాటు ప్రతిరోజు 2 జిబి డేటా, ఉచిత కాల్స్ పొందవచ్చును. ఇతర ఆపరేటర్ నుండి బిఎస్ఎన్ఎల్ కు పోర్ట్ అయిన వారికి కూడా ఈ ఆఫర్ వర్తిస్తుంది. కావున వినియోగదారులు దగ్గర్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ సేవా కేంద్రము లేదా రిటైలర్ ను సందర్శించి ఈ ఉచిత ఆఫర్ను పొందగలరు. 4జి ను ప్రారంభించిన తరువాత డేటా స్పీడులో మంచి వ ృద్ధిని నమోదు చేసుకున్న తరుణంలో ఈ ఆఫర్ వినియోగదారులకు మంచి ఉపయోగకరంగా ఉంటుంది అని కర్నూలు టెలికాం డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ జి రమేష్ తెలియజేశారు. **జి రమేష్, ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ టెలికాం డిస్ట్రిక్ట్, కర్నూల్.**

# అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండ





## అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,73,452 రైతులకు రూ.183 కోట్లు లబ్ది జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు** .....అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండ గా నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,73,452 రైతులకు రూ.183 కోట్లు లబ్ది కలిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఎమ్మిగనూరు మండలంలోని క ృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి లో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2025- 26 మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి 3 విడతలుగా 20 వేల రూపాయలు అందించడం జరుగుతోందన్నారు.. అందులో భాగంగా ఈరోజు మొదటి విడత కింద రైతుల ఖాతాల్లో 7 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2 లక్షల 70 వేల ఎకరాల్లో పంటలు సాగవుతోందని, 9 వేల 264 క్వింటాళ్ళ విత్తనాలను, ఎరువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.. యూరియాకు ఇంకా డిమాండ్ ఉందని, ప్రస్తుతం అన్ని రైతు సేవా కేంద్రాల్లో, పాక్స్ లో యూరియాను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.. వ్యవసాయంలో రైతులు నూతన టెక్నాలజీని వినియోగించుకొని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్ళాలని కలెక్టర్ రైతులకు సూచించారు..ఒకప్పుడు మనమందరం సేంద్రియ ఎరువులతోనే పంటలు పండించే వాళ్ళమని, కాలక్రమేణ ఎరువులు వేయడం, పురుగుల మందు చల్లడం లాంటివి చేస్తున్నామన్నారు.. వాటి ద్వారా పంట పెరిగినప్పటికీ, ఆరోగ్యానికి చాలా హానికరంగా మారిపోయిందన్నారు.. అందువల్ల మరల సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలన్నారు.... యూరియా ను తగ్గించి నానో ఎరువుల వాడకానికి అలవాటు పడాలన్నారు.. జిల్లాలో న్యాచురల్ ఫార్మింగ్ కింద లక్ష 32 వేల ఎకరాలలో సాగు లక్ష్యం కాగా 52 వేల ఎకరాల్లో నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు... పంటల సబ్సిడీ, పంటల ఇన్సూరెన్స్, అన్నదాత సుఖీభవ తదితర పథకాలకు ఈ క్రాప్ ఆధారంగా డేటా తీసుకోవడం జరుగుతుందన్నారు.. అందువల్ల రైతులందరూ ఖచ్చితంగా ఈ కేవైసీ చేయించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు.. డ్రోన్ టెక్నాలజీ ని ఉపయోగించుకుని రైతులు లబ్ది పొందాలని కలెక్టర్ రైతులను కోరారు..జిల్లాలో 35 మందికి డ్రోన్స్ ని మంజూరు చేయడం జరుగుతోందన్నారు. డ్రోన్ ను ఉపయోగించడం వల్ల కొంతమందికి ఉపాధి రావడంతో పాటు ఇన్వెస్ట్మెంట్ తగ్గుతుందన్నారు.. జిల్లాలో రైతులు హార్టికల్చర్ పంటల సాగు ను పెంచాలన్నారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ ను బట్టి, వ్యవసాయ అధికారుల సలహాలను తీసుకుని రైతులు పంటలు సాగు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ 3 వేల 500 క్యూసెక్కుల మేరకు వెడల్పు చేయడం జరిగిందని, తద్వారా జిల్లాలో నీటి పారుదల సౌకర్యం పెరుగుతుందన్నారు. అలాగే 68 ట్యాంక్ లను పూర్తిగా నింపడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది కూడా గాజుల దిన్నె ప్రాజెక్ట్ కు కూడా నీటిని వదలడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు..సబ్ కలెక్టర్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ది కి సంబంధించిన మెగా చెక్కును రైతులకు అందచేశారు... అదే విధంగా రైతులకు విత్తన సంచులను అందించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ను కలెక్టర్ పరిశీలించారు.. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు మార్కెట్ చైర్మన్ మల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, తహసిల్దార్ శేషఫణి, తదితరులు పాల్గొన్నారు...

# అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకం మొదటి విడత



**ప్రొద్దుటూరు ఆగస్టు 2 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు మండలం చెన్నమరాజు పల్లె గ్రామంలో "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకం మొదటి విడత నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ,జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగు,ఉత్పత్తి,మార్కెట్ విషయాల్లో రైతుల ఆలోచన విధానంలో మార్పు రావాలని పేర్కొన్నారు.ఇవాళ పంట పండించడం కష్టం కాదని,పండించిన పంటను మార్కెట్ చేసుకోవడం రైతు తెలివి తేటల మీద ఆధారపడి ఉందన్నారు. రైతులకు సపోర్టుగా అగ్రికల్చర్,హార్టికల్చర్ శాఖలు,తాను ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎగుమతి విధానంలో పంటలు పండించాలని తెలియజేశారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో మరొక హామీని విజయవంతంగా నెరవేర్చింది కూటమి ప్రభుత్వం."అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5000/- రూపాయలు కేంద్ర వాటా కింద ఒక్కో రైతుకు రూ.2 వేల రూపాయలు రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడం జరిగింది. ప్రొద్దుటూరు నియోజక వర్గంలో మొత్తం 10,326 మంది రైతులకు 7 కోట్ల 10 లక్షల రూపాయలు నిధులు విడుదల కావడం జరిగింది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7 వేలు జమ..ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు.తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం అన్నదాతల సంక్షేమమని తెలుగుదేశం పార్టీ ఆవిరావేం నాటి నుంచే రైతన్నల అభ్యున్నతే మా ధ్యేయమని తెలిపారు.రైతుల కోసం ఉచిత విత్తనాలు,ఎరువులు,గిట్టుబాటు ధరలు వంటి అన్నదాతల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ , ప్రొద్దుటూరు మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ,మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి , ఏడి అనిత , ఎమ్మార్వో గంగయ్య , ఏవో వరహరి ,కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ,లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి ,సర్పంచ్ రాజువారి ఆదిలక్షుమ్మ,సింగల్ విండో వి మాజీ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య,వ్యవసాయ అధికారులు,రైతులు,గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.



# మిఠాయి వేణు గారి మాత ృమూర్తి మ ృతికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల సంతాపం

## పార్టీ సీనియర్ నాయకులు బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ పరామర్శ ఘన నివాళులు

**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు ఆగస్ట్ 2** ఎమ్మిగనూరు పట్టణంలోని 20వ వార్డు నివాసి మిఠాయి వేణు తల్లి అనారోగ్యంతో మ ృతి చెందిన వార్త పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఆమె మ ృతిపై విచారం వ్యక్తం చేస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ వారి కుటుంబానికి పరామర్శ తెలిపారు. ఈ సందరరేగా పార్టీ సీనియర్ నాయకులు బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ , 20వ వార్డు ఇంచార్జ్ బంగి శ్రీరామ్ ,జిల్లా యాక్టివిటి కార్యదర్శి యు.కె రాజశేఖర్ , పట్టణ ప్రధాన కార్యదర్శి యు.యు. నాగేష్ మిఠాయి వేణు ఇంటికి వెళ్లి మ ృతురాలి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యం చెప్పి, వారి బాధను పంచుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప ,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె శివ ,జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్ ,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయ బజారి గారు,పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు ,పట్టణ కార్యదర్శులు గుర్వ మాభాషా,యు యు నాగేష్, బంగి శ్రీరామ్,జెరుబండి రఘువీర,2వ వార్డు ఇంచార్జ్ చంద్ర, 18వ వార్డు ఇంచార్జ్ సోమేశ్, తదితరులు పాల్గొని, మ ృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి భగవంతుడు ఓర్పు, మనోధైర్యం కలిగించాలంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అంతా మిఠాయి వేణు గారి కుటుంబానికి తోడుగా నిలుస్తాయని నాయకులు తెలిపారు.



# ఆయిల్ పామ్ సాగుతో రెట్టింపు ఆదాయం



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 2** నందవరం మండలంలోని పూల చింత గ్రామంలో ఉద్యాన శాఖ మరియు లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు గారు ఆయిల్ పామ్ సాగుతో రెట్టింపు ఆదాయం పొందవచ్చునని రైతులకు తెలియ జేశారు . ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అతి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని ఇచ్చే పంట ఆయిల్ పామ్ పంట అన్నారు. ఉద్యాన శాఖ నుంచి 100% సబ్సిడీతో మొక్కలు ఇవ్వడంతో పాటు, నాలుగు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చుకై తోడ్పాటు, ఉంటుందని తెలియ జేశారు. ఈ ఆయిల్ పామ్ పంట సాగును చేపట్టదలచిన రైతులు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని లేదా స్విమ్మింగ్ ఫుడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి శ్రీవాణి, మంత్రాలయం ఉద్యాన శాఖ అధికారి అపర?, పూల చింత గ్రామ సర్పంచ్ బండేష్ స్వామి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమంత్ పాల్, ఫీల్డ్ ఆఫీసర్లు రైతులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ప్రొటెక్షన్ వాచర్ కి గాయాలు..

## రోడ్డుపైనే సంచరిస్తున్న ఆవులు.. ప్రమాదాల బారిన వాహనదారులు, ప్రజలు

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఆవులను ద్విచక్ర వాహనం ఢీకొని రవి అనే వ్యక్తికి గాయాలైన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. శనివారం స్థానికుల వివరాల మేరకు.. గోస్పాడు మండలం కాంద్రపల్లె గ్రామానికి చెందిన రవి అనే ప్రొటెక్షన్ వాచర్ బైక్ పై ఈగల్ బేస్ క్యాంప్ లో గా విధులు నిర్వహించడానికి శుక్రవారం అర్ధరాత్రి వస్తున్నారన్నారు. గాజులపల్లి గ్రామ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపాన రోడ్డు పై ఆవుల మంద కనిపించకపోవడంతో వాటిని ద్విచక్ర వాహనం ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో అతనికి తలకి గాయాలు అయ్యాయని తెలిపారు.రోడ్డు భద్రతా విభాగం సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పశువుల యజమానుల నిర్లక్ష్యంతో రోడ్లపై ప్రమాదాలు జరగుతున్నాయి.



అయినా పశువుల యాజమానులకు పట్టింపు లేకుండా పో యింది.ఆవులు రోడ్లపైపోట్లాడడం, పడుకోవడంతో వాహనదారులు, ప్రజలు ప్రదాదాల బారిన పడతున్నారు.రోడ్డు మధ్యలో ఆవులు తిష్ట వేసి వచ్చి పోయే వాహనాలకు స్పీడు బ్రేకర్లుగా మారుతున్నాయని, రాత్రిపూట కొద్దిగా వేగంగా వెళుతున్న సమయంలో ఆవులు గుంపులు గుంపులుగా రోడ్డుకు అడ్డంగా రావడంతో, వాహనాలు తిరగబడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని, వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆవులు రోడ్లపైకి విచ్చలవిడిగా తిరుగుతూ వాహన చోదగులతో పాటు చిరు వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రాత్రి పూట దగ్గరికి వచ్చినంత వరకు ఆవులు పడుకున్నది అర్థం కాని పరిస్థితి. రోడ్డు మీద తిరిగే ఆవులను గోశాల కి తరలించాలని, లేదా తమ యజమానులు తీసుకొని వెళ్లే విధంగా, అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది**

**రైతుల శ్రేయస్సు కోసం విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి**

**రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**రైతులందరికీ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం**

**నంద్యాల రూరల్ పల్లె వెలుగు** :రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశంజిల్లా, దర్శి గ్రామంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం, 2025- 26 ఆర్థిక సంవత్సరానికి మొదటి విడతగా ఒక్కొక్క రైతుకు అన్నదాత సుఖీభవ ద్వారా 5వేలు, పీఎం కిసాన్ ద్వారా 2, వేలు మొత్తం 7000 రూపాయలు రైతుల ఎకౌంటుకు జమ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల మండల పరిధిలోని కానాల గ్రామంలోని బుగ్గ రామేశ్వరం దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొని పీఎం సీఎం ప్రత్యక్ష ప్రసంగాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ, న్యాయ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ....రైతులు పంట వేసినప్పటినుంచి ధాన్యం ఇంటికి వచ్చేవరకూ ప్రభుత్వం అండగా ఉంటూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుందన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రైతుల సంక్షేమానికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పంట వేసి నష్ట పోయినట్లయితే వెంటనే వారికి ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు సేవ కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ క్రాప్ పంట నమోదు చేసుకోవాలని ఈ క్రాపు పంట నమో ద్వారా ప్రభుత్వ పథకాలు రైతులకు సులభతరంగా అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి వ్యవసాయ రంగంలో విశేష మార్పు కనిపించే విధంగా సబ్సిడీతో యంత్ర పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.గతంలో పెన్షన్, రేషన్ కార్డులు కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరిగే వారిని నేడు అధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల గుమ్మం తట్టి వారికి పథకాలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఈ పథకం వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు నాలుగువేల నుంచి 15 వేల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎప్పుడూ ఎన్నడూ లేని విధంగా ప్రతి కుటుంబానికి దాదాపు లక్ష రూపాయల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో నంద్యాల జిల్లాలో కేసీ కెనాల్ కాలువ తప్ప ఏమీ లేదని ప్రస్తుతం మన ప్రాంతంలో నాలుగైదు కాలువల ద్వారా ఈ ప్రాంతానికి నీరు వస్తుందన్నారు. ఇదంతా దివంగత ఎన్టీ రామారావు గారి కృషి వల్ల నేడు నంద్యాల జిల్లా సస్యశ్యామలంగా ఉందన్నారు. నేడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎక్కువ మోతాదులో యూరియా వాడకుండా అవసరం మేరకు మాత్రమే వాడాలన్నారు. ఎకరాకు కేవలం రెండు బ్యాగులు మాత్రమే యూరియా వాడాలని ఎక్కువ యూరియా వాడడం వల్ల భూసారం దెబ్బతిని ప్రజలకు అనేక రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. గతంలో వర్షాధారం మీద ఆధారపడి మన ప్రాంతంలో ఉన్న చెరువులు కుంటలు నిండే పరిస్థితి ఉండేదని నేడు తెలుగు గంగా, హెచ్ ఎన్ ఎస్ ఎస్ తదితర కాలువల ద్వారా మన చెరువులు నింపుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రస్తుతం అమరావతి నుంచి కుప్పం వరకు కాలువల ద్వారా నీరు పోవడంతో మన ప్రాంత వ్యవసాయ భూములకు అధిక డిమాండ్ ఏర్పడిందన్నారు. వెనకబడి ఉన్న మన ప్రాంతానికి మంచి డిమాండ్ రావడం ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాల వల్లనే అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో చాలామంది నిరుద్యోగులకు ఉపాధిగా అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ మరియు పోలీస్ ఉద్యోగాలు కూడా చాలామందికి రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో ముఖ్యమంత్రివర్యులు హైదరాబాదును ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని అదేవిధంగా అమరావతిలో విద్యాసంస్థలు పరిశ్రమలు ఔటర్ రింగ్ రోడ్డు వంటి అభివృద్ధి పనులు చేసి రాజధాని రూపురేఖలు మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వం పదికాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అనంతరం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలకు సంబంధించి 206052 మంది రైతులకు రూ.140.57 కోట్ల మెగా చెక్కును మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు

## ఎంపీ నిధుల పనుల్లో నాణ్యత పాటించాలి.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధుల ద్వారా చేపట్టే పనుల్లో నాణ్యత పాటించాలని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి కోరారు. శనివారం నంద్యాల మండలం కానాల, గోస్పాడు మండలం ఎం. కృషా?పురం గ్రామాల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరీ నిధులతో జరుగుతున్న సిమెంట్ రోడ్లు, తాగునీటి పైప్ లైన్ నిర్మాణం పనులను నరహరి విశ్వనాథ్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పంచాయతీ రాజ్ ఇంజనీర్ నరేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీర్ మురళీనాయక్, పంచాయతీ కార్యదర్శి సరకమ్మ, ఏ ఈ రమ్య, అజయ్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి



**మహానంది, పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధికి సంబంధించి మహానంది మండలానికి 4,200 మంది రైతులకు రూ.2 కోట్ల 88 లక్షల చెక్కు, శ్రీశైలం నియోజకవర్గానికి 25,018 మంది రైతులకు రూ.17 కోట్ల 19 లక్షల చెక్కులను రైతులకు అందచేశారు.ఆయన మాట్లాడుతూ..అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద మొదటి విడతగా అర్హత ఉన్న ప్రతి రైతుకు రూ.7,000 రైతులు అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో రూ.7,000ఒకసారి, రబీ సీజన్లో రూ.7,000ఒకసారి, సమ్మర్ సీజన్లో రూ.6000 , మూడు విడతల్లో మొత్తం రూ.20,000 వేలు రైతుల అకౌంట్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు లోక్ నరసమ్మ, సర్పంచ్లు కందుల వర లక్ష్మమ్మ, షేక్ అస్లాం భాష,ఎంపీటీసీ కుంచెపు లక్ష్మీ నరసమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, యూనిటీ ఇన్చార్జీలు ఈడిగ రాముడు, గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, జనసేన నాయకులు మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత






**పల్లె వెలుగు,పాణ్యం** రైతన్నను అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు.శనివారం ఉదయం పాణ్యం నియోజకవర్గం పాణ్యం మండల కేంద్రంలో రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్ పథకం కింద మొదటి విడతగా 2000 ం5000 రూపాయలతో కలిపి రూ.7,000 చొప్పున ప్రతి రైతుకు అందించడానికి నియోజకవర్గ వ్యాప్తంగా 37981 మంది రైతులకు రూ.22.39 కోట్ల రూపాయలు చెక్ పంపిణి కార్యక్రమాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ముందుగా రైతులు సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన పంటలను పరిశీలించి ఏ విధంగా పండిస్తారని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డ్రోన్ ద్వారా పిచికారి చేయు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు.రైతులు ఎవరికైనా పిచికారి చేసే డ్రోన్లు కావాలనుకుంటే సబ్సిడీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు. రైతులకు చెక్ అందించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఈరోజు అన్నదాత సుఖీభవ కింద రైతన్న కి ?7,000 మొదటి విడతగా అందించడం జరుగుతుందన్నారు. అన్న నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించినప్పుడే పసుపు జెండాలోనే నాగలి గుర్తును పెట్టి దేశానికి రైతే రాజు వెన్నుముక అని చెప్పిన మహనీయుడు అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నదులు అనుసంధానముతో రైతంగానికి మేలు జరిగే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వంలా కాకుండా రైతన్నలు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి వారి ఖాతాలలో 46 గంటల్లో పే డబ్బులు పడే విధంగా చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు సబ్సిడీపై అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లా కాకుండా అన్ని విధాల రైతులను ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,ఎమ్మార్వో నరేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పాణ్యం మండల వ్యవసాయ అధికారి జయప్రకాశ్ రెడ్డి, ఓర్వకల్లు వ్యవసాయ అధికారిని మధుమతి, గడివేముల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, కల్లూరు మండల వ్యవసాయ అధికారి విషు?వర్ధన్ రెడ్డి,ఇతర వ్యవసాయ సంబంధిత అధికారులు టిడిపి మండల కన్వీనర్ జయరామి రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గీత, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఎంపీటీసీలు రంగా రమేష్,భాస్కర్ రెడ్డి, టిడిపి మండల నాయకులు అమరసింహా రెడ్డి,మిలటరీ సుబ్బారెడ్డి, శివశంకర్ రెడ్డి,ఇతర టిడిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సహకారంతో దొర్నిపాడు సహకార సంఘం అభివృద్ధి పథంలో సిద్ది హర్షవర్ధన్ సీ,ఈ,వో




**దొర్నిపాడు ఆగస్టు 2 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా దొర్నిపాడు వ్యవసాయపరపతి సహకార రైతుల సహకారంతోఅభివృద్ధి పథంలో పయనిస్తుందని%జజుూ%. సిద్ది హర్ష వర్ధన్అన్నారు,శనివారం దొర్నిపాడు సహకార సంఘం నందు సీఈవో సిద్ధిహర్షవర్ధన్అధ్యక్షతన రైతులతో పీఎం, కిసాన్ అన్నదాత సుఖీభవ నిధుల విడుదలపై రైతులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొర్నిపాడువ్యవసాయ సహకార సంఘం ప్రస్తుత ఆర్థిక సం'వరకు 14కోట్ల ఔట్ స్టాండింగ్ ఉందన్నారు ఈ సహకార సంఘం ఉమ్మడి నంద్యాల కర్నూల్ జిల్లాలో 99 సహకార సంఘాలు ఉండగా ఫార్మర్ ప్రొడక్షన్ ఆర్గనైస్ %ఖీూ% క్రింద 11సహకార సంఘాలు ఎంపిక అయినాయి అన్నారు,అందులో దొర్నిపాడు సహకార సంఘం ఒకటి అన్నారు, ఎంపిక కావడం మూలంగ. సహకార సంఘం ద్వారా గ్యాస్ ఏజెన్సిలు. పెట్రోల్. బంకులు. సీడ్ ప్రాసింగ్ యూనిట్ లు. ఈ సేవ కేంద్రాలు. ప్రధానమంత్రి జనరిక్ ఔసదవిక్రయ కేంద్రాలు ఇంకా మరిఎన్నో కార్యక్రమాలు సహకారసంఘాల ద్వారా నిర్వహించ వచ్చు అన్నారు. ఈ సహకార సంఘం లో 1410మంది సభ్యులు ఉన్నారన్నారు వారందరి సహకారంతో అభివృద్ధిజరిగిందని అన్నారు,ఈ రోజురాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అన్న దాత సుఖీభవ క్రింద రైతులకు సం 20వేలు ఇచ్చే భాగంలో భాగంగా మొదటి విడత నిధులు విడుదల చేసి నందుకు ప్రధాన మంత్రి. నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు కు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలుపుచున్నానన్నా రూ అనంతరం విద్యావంతుడు యువ రైతుకేదాటినరసింహ మాట్లాడుతూ నానో యూరియా నానో %ణూూ% లిక్విడ్. మంచి ఫలితాలు ఇస్తాయని రైతులు వీటిని వాడి డబ్బు ఆద చేయాలనీ. అన్నారు. ఈ కార్యక్రమం లో కోయిలకుంట్ల కె డి సి సి. సూపర్ వైజర్ కె, ప్రతాప్ రెడ్డి,. బ్యాంకు సిబ్బంది, మాజీ సర్పంచ్. సిద్ది నారాయణ, కె సి డిస్టబుటరీ ఉపాధ్యక్షుడు లింగుట్ల నాయుడు టీడీపీ నాయకులు పి, శ్రీను, రమేష్ బాబు ఇతర నాయకులు. %జుటఎశీ% క్రిబ్ కో సిబ్బంది పాల్గొన్నారు.




# ఇక్కడ పండుగ వాతావరణం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 2 :** ఇక్కడ పండుగ వాతావరణం నెలకొని ఉంది. ఇక్కడ అంటే! ఇక్కడేనండి బాబు! బండి ఆత్మకూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అన్నమాట! మండల స్థాయి నాయకులు, అందులోనూ అధికార పార్టీకి చెందిన నాయకులు, మండల స్థాయి అధికారులతో పాటు, జిల్లాస్థాయి కి చెందిన అధికారులు సైతం శనివారం ఇక్కడికి చేరుకున్నారు. కార్యాలయం ఆవరణంలో పండుగ వాతావరణ న్ని ఏర్పాటు చేయించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద వారి ఖాతాలలో నగదు సొమ్ము జమ చేస్తున్న కారణంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు రైతులు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని పనిచేస్తుందని ఆ దిశగానే అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు అమలు చేస్తూ ఉందని నాయకులు పేర్కొన్నారు. సమావేశ అనంతరం మండలంలో 7734 మంది రైతులకు ఐదు కోట్ల 38 లక్షల మేరకు మంజూరు అయిన మెగా చెక్కును చెక్కును ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా డీఆర్డీఏ మద్దిలేటి ఏ డి ఏ చెన్నయ్య తదితరులు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కు సంబంధించి ఏదైనా సందేహాలు ఉంటే 1505 2551 కి ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఆధార్ నుండి లింక్ అయిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి 7వేల రూపాయలు రైతుల ఖాతాలో జమవుతాయని అర్హత ఉండి నగదు సొమ్ము జమ కాకపోతే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్, తహసిల్దార్ పద్మావతమ్మ, ఏవో శ్యామలమ్మ, వ్యవసాయ అధికారి పవన్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ము మ్మడి నాగ కృషా?రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి తెలుగు వైస్ చైర్మన్ కంచర్ల మనోహర్ చౌదరి, బాల సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, శ్రీశైలం టేస్టీ బోర్డు మాజీ డైరెక్టర్ చిట్టిబోట్ల భరద్వాజ్ శర్మ, తెలుగు యువత అధ్యక్షులు మల్లేష్ రెడ్డి, జాకీర్ ఖాన్,, అంజాత్ ఖాన్, మధుసూదన్ రెడ్డి కొత్తూరయ్య పాటు తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు నిర్మాణం చేపట్టాలని సంతకాల సేకరణ.

**రుద్రవరం. పల్లె వెలుగు :** రోడ్డు నిర్మాణం చేపట్టాలని శనివారం నాడు సిపిఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. భారతకమ్యూనిస్టు పార్టీ( సిపిఐ )ఆధ్వర్యంలో చిన్న కంబలూరు మెట్ట నుండి వక్కిలేరు వాగు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు సిపిఐ మండల కార్యదర్శి పి బాల నరసింహులు అఖిల భారత యువజన సమాఖ్య ఆళ్లగడ్డ కార్యదర్శి జి మధు. పాములేటి, రాజన్న లు తెలిపారు. ఈ సందరరేగా మండల కార్యదర్శి పి బాల నరసింహులు మాట్లాడుతూ దాదాపు 6 సంవత్సరాలుగా ఈ రోడ్డు సరిగా లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రుద్రవరం నుంచి సిరివెళ్ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అంతే కాకుండా వక్కిలేరు ఊట వాగు పైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు 95 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయిస్తామని బహిరంగ సభలో చెప్పడం జరిగింది. అప్పటి ఎమ్మెల్యే గంగుల బీజేంద్ర రెడ్డి కూడా రుద్రవరం సిరివెళ్ల రోడ్డుకి 95 కోట్లు మంజూరు చేయించామని చెప్పడం జరిగిందన్నారు. కానీ ఇంతవరకు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టలేదు 2024లో ప్రభుత్వం మారింది తెలుగుదేశం ప్రభుత్వం మేము రోడ్లన్నీ బాగు చేయిస్తామని చెప్పారు. చిన్న కంబలూరు మెట్ట నుండి వక్కిలేరు వాగు వరకు, సిరివెళ్ల మెట్ట నుండి యాల్లూరు మరియు గోస్పాడు వరకు రోడ్ల నిర్మాణం జరగడం లేదు. ఈ రోడ్లు ప్రభుత్వ అధికారులకు స్థానిక ఎమ్మెల్యేకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు కాబట్టి స్థానిక ఎమ్మెల్యే అయినా దీనిపైన సీరియస్ గా తీసుకొని రోడ్డు ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని సిపిఐ పార్టీగా ఎమ్మెల్యే ని కోరుతున్నామని తెలిపారు ఇప్పటికైనా అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలు పడే ఇబ్బందులు బాధలు తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో సంతకాల సేకరణ ను అర్జితో పాటు కలెక్టర్ కి అందజేస్తామని తెలిపారు. కలెక్టరు కూడా సానుకూలంగా స్పందించకపోతే ప్రజా ప్రయోజన వాజ్యం కింద కోర్టును సంప్రదిస్తామని తెలిపారు.




## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు గిరిజన పాఠశాల విద్యార్థుల ఎంపిక




**మహానంది, పల్లె వెలుగు** మహానంది గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు శివ సాయి,ఆదిత్య, చిన్న, బిసన్నలు నంద్యాల ఇండోర్ స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ జూడో పోటీల్లో జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు సత్యాలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీన మంగళగిరిలో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలకు విద్యార్థులు పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయి జూడో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సత్యాలు,వ్యాయామ ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, సిబ్బంది అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# అన్నదాత కళ్ళల్లో ఆనందం





**పీఎం కిసాన్ తో పాటు అన్నదాత సుఖీభవ నగదు జమ.**
**మూడు విడతలో 20000 రూపాయలు అర్హులైన ప్రతి రైతన్నకు అండగా కూటం ప్రభుత్వం.**
**సూపర్ సిక్స్ హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ రైతన్నల ఖాతాలో నగదు జమ.**

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 2**
కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈరోజు అనగా 02.08.2025 అన్నదాత సుఖీభవ' మరియు 'పీఎం కిసాన్'ప్రోగ్రాం ఆదోని మండలం,నాగనాతనహళ్లి గ్రామములో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదోని వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ఆదోని మండలంలో ఈ సంవత్సరం మొదటి విడతలో భాగంగా అర్హులైన ప్రతి రైతుకి 7000 చొప్పున ఆదోని నియోజకవర్గంలో మొత్తం 18722 మంది రైతుల లబ్ధిదారులకు రూ.12.32 కోట్ల రూపాయలు వారి యొక్క బ్యాంక్ ఖాతాలలో అన్నదాత పిఎం కిసాన్ పథకం కింద జమ చేయడం జరిగింది అదేవిధంగా నాగనాతన హళ్లి గ్రామానికి సంబంధించి 1053 మంది లబ్ధిదారుల రైతు సోదరులకు రూ 73,71000 రూపాయలు వారి యొక్క బ్యాంకు ఖాతాలో ద్వారా జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుబ/కురువ కార్పొరేషన్ చైర్మన్ ఎం.దేవేంద్రప్ప, నాగనాథన హల్లి గ్రామ సర్పంచ్ వరదప్ప, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భూపాల్ చౌదరి,బిజెపి ఆదోని మండల కన్వీనర్ నాగరాజు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.ఆది క ృష?మ్మ, ఏపీ శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, నీటి సంఘం డిస్ట్రిబ్యూటర్ రామస్వామి, పెద్ద హరివాణం సొసైటీ చైర్మన్ శేసిరెడ్డి, రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండవగల్ అయ్యన్న, గ్రామ నాయకులు సుబ్బారెడ్డి, రామక ృష?రెడ్డి, మంజునాథ్ గౌడ్, లింగరాజు, నరసింహుకు, ఆదోని వ్యవసాయ అధికారి మరియు సిబ్బంది,గ్రామ రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## రాయలసీమలో ప్రధాన సంత మైదుకూరు సంతగా పేరుంది..



**మైదుకూరు ఆగస్టు 2 పల్లె వెలుగు** మైదుకూరు పురపాలక లో శనివారం సంతలోసడెమియాగా ఆ రోజు దారుణాలు చోటు చేసుకుంటున్నాయి.. ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేసే రోగం వచ్చిన గొర్రెలను మేకలను కొందరు వ్యక్తుల అమ్ముతున్నారు.. మరుసటి రోజు ఆదివారం కావడంతో వాటిని మటన్ గా చేసి అమ్ముతున్నారు. . ప్రజారోగ్య శాఖ అధికారులు వీటిని గమనించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలఆరోగ్యంకాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థిని సంధ్యారాణికి కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో సీటు... ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు.




**రుద్రవరం పల్లె వెలుగు :** రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల కి చెందిన విద్యార్థిని బి. సంధ్యారాణి రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటుతూ, సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కర్నూల్ (%ూఅశ్రీజవతీ జీబఎఅశ్రీవవ +శీజవతీఅఎవత్ జశీశ్రీశ్రీవస్త్రవ – ూబ్‌శీఅశీఎశీబం%) లో ప్రవేశానికి జరిగిన ప్రవేశ పరీక్షలో 18వ ర్యాంకు సాధించి కళాశాలలో సీటు పొందినదని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. ఈ సందరరేగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంధ్యారాణి ఇంటర్ సి ఈ.సీ నందు 945 మార్కులు తెచ్చుకొని, జిల్లా మొదటి స్థానంలో నిలబడి ప్రతిభ అవార్డ్స్ కి ఎంపిక అయ్యారు అన్నారు.ఇప్పుడు 18 వ ర్యాంకు సాధించి ఈ విజయంతో తన క ృషి, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకతకు నిదర్శనంగా నిలిచింది అని అన్నారు. ఈ సందరరేగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు ఆమెను అభినందించారు. ఈ విజయం మా పాఠశాలకే గర్వకారణం. భవిష్యత్తులో మరెంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల



**ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మరియు గుడిసె కృష్ణమ్మలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.**

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 2** ఈరోజు ఆదోని లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసుకొని దళిత, గిరిజన, మైనారిటీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యు. జి. శ్రీనివాసులు, డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి టి. వీరేష్, ధనాపురం సర్పంచ్ చంద్రశేఖర్, నేషనల్ ట్రైన్ ఫెడరేషన్ రాయలసీమ ఇంచార్జ్ మోపిరి సూర్య, బీఎస్పీ ఆలూరు ఇంచార్జ్ రామలింగ,సుగుణ్యణమ్మ,విజయ్, శంకర్, నాగరాజ్ మాట్లాడుతూ. కర్నూలు జిల్లా పడమటి ప్రాంతమైన ఆదోని డివిజన్ లోని గ్రామీణ ప్రాంతాల్లోని దళితులపై అగ్రకులాల తోపాటు, వెనకబడిన కులాల వారు కులాధిక్యత కలిగి సాంఘిక వివక్షత చూపడం, వారిపై భౌతిక దాడులు, అత్యాచారాలకు పాల్పడడం కొత్త కాదు. ఆదోని బీజేపీ శాసనసభ్యులు పార్థ సారథి, టీడీపీ నాయకురాలు గుడిసె క ృష?మ్మ లు ధణాపురం గ్రామ దళిత సర్పంచ్ పి.చంద్ర శేఖర్ పట్ల కుల వివక్షతో అవమానించిన వీడియో చూసిన ప్రజలకు ఇట్టే అర్థం అవుతుంది. దానిని కప్పిపుచ్చుకోవడానికి క్షమాపణల నాటకాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలియజేస్తున్నాం. రాష్ట్రంలో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందరరేగా ప్రజల వద్దకు పార్థసారథి అనే కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు ధణాపురం గ్రామంలోని దేవాలయం కట్టమీద 16 జూన్, 2025 తేదిన సాయంత్రం సమావేశం అయ్యారు. ఆదోని శాసనసభ్యులు పార్థ సారథి తాగునీటి సమస్య పరిష్కారం కొరకు కేంద్ర ప్రభుత్వం నుండి తాను నిధులు మంజూరు చేయించిన విషయం ఆ గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ చేత చెప్పించే ప్రయత్నంచేశారు. బి.జె.పి. సర్పంచ్ చంద్ర శేఖర్ వేదిక మీద లేకపోవడంతో చర్చకు దారితీసింది. ఎమ్మెల్యే సర్పంచ్ చంద్రశేఖర్ ను వేదిక మీదకు పిలుస్తుండగా పక్కనే ఉన్న టీడీపీ నాయకురాలు గుడిసె క ృష?మ్మ తన నోటికి చేతిని అడ్డం పెట్టుకొని సర్పంచ్ ఎస్.సి ఎస్.సి అని ఎమ్మెల్యే చెవిలో చెప్పడం జరిగింది. ఈ లోపు ప్రజల మధ్య నిలబడి ఉన్న చంద్ర శేఖర్ వేదిక మీదకు రావడానికి ప్రయత్నం చేయగా సర్పంచ్ కు ఎమ్మెల్యే పార్థ సారథి తన చేయితో క్రిందకు చూపిస్తు తన కాళ్ళ కిందనే ఉండమని సైగ చేసి, అక్కడి నుంచే అతనితో మాట్లాడించడం కుల వివక్షత చూపడం కాదా అని మేం అడుగుతున్నాం. ఆయన తామంటే సరిపోని వైసీపీ పార్టీ వారు వీడియో ఎడిట్ చేసి తమమీద బురద చల్లడానికే ఇదంతా చేస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉంది. దళిత, గిరిజన,మైనారిటీ ప్రజా సంఘాలతో పాటు, అన్ని ప్రతిపక్ష పార్టీలు స్పందించి ఘటనను ఖండించడం జరిగింది. అదేవిధంగా దళిత, గిరిజన, మైనారిటీ ప్రజా సంఘాలు, కలసి వచ్చే పార్టీలతో వివిధ రూపాలలో ఆందోళనలు చేయగా, కూటమి నాయకులు కేవలం వైసీపీని సాకుగా చెప్పడం చూస్తే, వారు విషయం నుండి తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారని అర్థం అవుతుంది. ఎమ్మెల్యే పార్థ సారథి తాను గతంలో దళిత ఉద్యమాలలో పాల్గొన్నానని, తాను బీసీ కులానికి చెందిన వాడినని, సర్పంచ్ చంద్ర శేఖర్ పట్ల కుల వివక్షత చూపే ఉద్దేశ్యం తనకులేదని చెప్పారు. అదేనిజమైతే ఆయన సర్పంచ్ ఎస్సీ వాడైతేనేమి వేదిక మీదకు రమ్మని ఆహ్వానించి ఉండవచ్చు. కాని ఆయన ఆపని చేయలేదు. స్థానికంగా తమ వారినుండే ఆయనకు వ్యతిరేకత వ్యక్తం కావడం ఇష్టం లేకనే, దళిత సర్పంచ్ ను కిందనే నిలబెట్టి మాట్లాడించారని ప్రజలందరికి అర్థం అయ్యింది. సర్పంచ్ చంద్ర శేఖర్ వారినుండి తనకు జరిగిన అవమానం విషయమై 20 జూన్, 2025 తేదిన దళిత, గిరిజన, మైనారిటి ప్రజా సంఘాలతో ర్యాలీ గా వెళ్ళి అదోని సబ్ కలెక్టర్, ఇస్వి పోలీస్ స్టేషన్ సి.ఐ. కు ఆదోని ఎమ్మెల్యే మరియు గుడిసె క్రిష?మ్మ లపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది. వారు ఫిర్యాదు ఇచ్చినట్లు రసీదు ఇచ్చారు, కాని కేసును మాత్రం నమోదు చేయలేదు. దానితో సర్పంచ్ చంద్రశేఖర్ కర్నూలు జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు నిందితులపై కేసును నమోదు చేయమని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అగ్రవరా?ల మనసులో ఉన్న ఈ కుల వివక్షను రూపుమాపాలంటే ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఏదో సోషల్ మీడియా వేదికగా ఓ కామెంట్ పెట్టి, స్టేటస్ లు పెట్టి ఊరుకుంటే సరిపోదు గత నెల రోజులు పైబడి దళిత, గిరిజన, మైనారిటి సంఘాలన్నీ ఐక్యంగా చేస్తున్న మా ఈ పోరాటంలో ప్రతి ఒక్క దళిత, గిరిజన, మైనారిటిల ప్రజలు భాగస్వామ్యం అయినప్పుడే కుల వివక్ష నిర్మూలన, అంటరానితనం రూపుమాపగలం.ప్రజలు ఎన్నుకొన్న కూటమి ప్రభుత్వం దళితులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకొన్న ఎస్సీ, ఎస్టీ ( అత్యాచారాల నిరోధక) చట్టం, 1989 నేటికీ అమలు చేయకపోవడం శోచనీయం. నిందితులు కూటమి పార్టీకి చెందిన నాయకులు కావడమే అందుకు ప్రధాన కారణం. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాము ప్రజలకు ప్రజాస్వామ్యయుతమైన పరిపాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, తీరా అధికారంలోకి వచ్చిన తరువాత, చట్టబద్ధంగా పరిపాలన చేయకపోతే ఎలా ఇప్పటికైనా, ఆయన స్పందించి ధణాపురం దళిత సర్పంచ్ చంద్ర శేఖర్ ను అవమానించి, కుల వివక్షత చూపిన ఎమ్మెల్యే పార్థ సారథి, గుడిసె క ృష?మ్మ లపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసును నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.ఆదోని ఎమ్మెల్యే పి.వి. పార్థసారథి, గుడిసె క్రిష?మ్మలపై ఎస్సీ, ఎస్టీఅట్రాసిటి కేసు నమోదు చేయాలని ఆగస్టు 6వ తేదీన కర్నూలు జిల్లా కలెక్టరేట్ ముందు దళిత, గిరిజన, మైనారిటీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగు ధర్నా కార్యక్రమానికి దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాము. దళిత గిరిజన మైనారిటీ ప్రజాసంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆదోని.


ఆదోని ఎమ్మెల్యే డా॥ పి.వి. పార్థసారథి, గుడిసె క్రిష్ణమ్మ ల పై
SC, ST, అట్రాసిటి కేసు నమోదు చేసే వరకు
దళిత, గిరిజన, మైనారిటి ప్రజా సంఘాలు జరిపే పోరులో భాగస్వాములవుదాం....

ఓ దళిత, గిరిజన, మైనారిటీ బాంధువులారా! మన పై జరిగే కుల వివక్షత, భౌతిక దాడులపై జరిగే పోరాటానికి రండి..!! కదలి రండి...!! నేటికైనా తిరుగుబాటు చేద్దాం మన భావితరాలకు స్వేచ్ఛను కలిపిద్దాం రండి...! కదిలి రండి...!!ధణాపురం దళిత సర్పంచ్ పై కుల వివక్ష చూపిన వారిని అరెస్టు చేసే వరకు పోరుబాటుకు సిద్ధం అవుదాం. రండి...! కదిలి రండి...!!

ప్రజలారా!
కర్నూలు జిల్లా పడమటి ప్రాంతమైన ఆదోని డివిజన్ లోని గ్రామీణ ప్రాంతాల్లోని దళితులపై అగ్రకులాల తోపాటు, వెనకబడిన కులాల వారు కులాధిక్యత కలిగి సాంఘిక వివక్షత చూపడం, వారిపై భౌతిక దాడులు, అత్యాచారాలకు పాల్పడడం కొత్త కాదు. ఆదోని బీజేపీ శాసనసభ్యులు పార్థ సారథి, టీడీపీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మలు ధణాపురం గ్రామ దళిత సర్పంచ్ చంద్ర శేఖర్ పట్ల కుల వివక్షతో అవమానించిన వీడియో చూసిన ప్రజలకు ఇట్టే అర్థం అవుతుంది. దానిని కప్పిపుచ్చుకోవడానికి "క్షమాపణల" నాటకాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలియజేస్తున్నాం.

రాష్ట్రంలో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజల వద్దకు పార్థసారథి అనే కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు ధణాపురం గ్రామంలోని దేవాలయం కట్టమీద 16 జూన్, 2025 తేదిన సాయంత్రం సమావేశం అయ్యారు. ఆదోని శాసనసభ్యులు పార్థ సారథి తాగునీటి సమస్య పరిష్కారం కొరకు కేంద్ర ప్రభుత్వం నుండి తాను నిధులు మంజూరు చేయించిన విషయం ఆ గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ చేత చెప్పించే ప్రయత్నంచేశారు. బి.జె.పి. సర్పంచ్ చంద్ర శేఖర్ వేదిక మీద లేకపోవడంతో చర్చకు దారితీసింది. ఎమ్మెల్యే సర్పంచ్ చంద్రశేఖర్ ను వేదిక మీదకు పిలుస్తుండగా పక్కనే ఉన్న టీడీపీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ తన నోటికి చేతిని అడ్డం పెట్టుకొని సర్పంచ్ ఎస్.సి ఎస్.సి. అని ఎమ్మెల్యే చెవిలో చెప్పడం జరిగింది. ఈ లోపు ప్రజల మధ్య నిలబడి ఉన్న చంద్ర శేఖర్ వేదిక మీదకు రావడానికి ప్రయత్నం చేయగా సర్పంచ్ కు ఎమ్మెల్యే పార్థ సారథి తన చేయితో క్రిందకు చూపిస్తు తన కాళ్ళ కిందనే ఉండమని సైగ చేసి, అక్కడి నుంచే అతనితో మాట్లాడించడం కుల వివక్షత చూపడం కాదా? అని మేం అడుగుతున్నాం. ఆయన తామంటే సరిపోని వైసీపీ పార్టీ వారు వీడియో ఎడిట్ చేసి తమమీద బురద చల్లడానికే ఇదంతా చేస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉంది. దళిత, గిరిజన,

## ఘనంగా శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామికి పూజలు.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండల కేంద్రం రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామికి శనివారం నాడు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ వాస్తవ్యులు డాక్టర్ దీక్షితుల సుబ్రహ్మణ్యం చే భక్తి గానలహరి కార్యక్రమం అనగా అన్నమాచార్య కీర్తనలు మరియు అమ్మ వారి కీర్తనలు , శివ కీర్తనలు , ప్రవచన కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు ఉదయం అల్పాహారము మధ్యాహ్నం భోజనం వసతి కల్పించారు.

## టీటీడీకి అనుసంధానంగా రూ.100 కోట్లతో కొడంగల్ ఆలయ అభివృద్ధి

టీటీడీకి అనుసంధానంగా ఆగమ శాస్త్రం ప్రకారం కొడంగల్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని రూ.100 కోట్లతో అభివ ృద్ధి చేస్తామని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ అన్నారు. ఆమె శనివారం వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌లో పర్యటించారు. కలెక్టర్ ప్రతీక్ జైన్, దేవాదాయశాఖ కమిషనర్ వెంకట్రావ్, ధార్మిక సలహాదారులు గోవిందు, హరితో కలిసి వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన ఆమెకు ధర్మకర్తలు పూర? కుంభంతో స్వాగతం పలికారు. సీఎం ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం టీటీడీ తరహాలో ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపా రు. ఆలయ అభివ ృద్ధిలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి ప్రభుత్వం.. ఇంటి స్థలంతోపాటు పరిహారం చెల్లిస్తుందన్నారు. అంతకు ముందు కడా కార్యాలయంలో ఆలయ పనులపై ప్రజంటేషన్‌ను పరిశీలించారు.

**అనుమతి లేకుండా లోకకల్యాణాలు, బ్రహ్మోత్సవాలు వద్దు** దేవాదాయ శాఖలో విధులు నిర్వహిస్తున్న వేదపండితులు, అర్చకులు ముందస్తు అనుమతి లేకుం డా లోకకల్యాణాలు, బ్రహ్మోత్సవాలు, ప్రవచనాలు నిర్వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కొందరు వేదపండితులు, అర్చకులు అనుమతులు లేకుండా రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి ద ృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయంలో కమిషనర్ ద ృష్టి సారించాలని, స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ సర్క్యులర్ జారీ చేయాలన్నారు. అర్చక, ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో పనిచేస్తూ గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు పొందుతున్న అర్చక, ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా సదుపాయం కల్పించేందుకు ఉన్నతాధికారులు నిర్ణ యించారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం





**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ .**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండ





**అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,73,452 రైతులకు రూ.183 కోట్లు లబ్ది**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 02 .....అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండ గా నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,73,452 రైతులకు రూ.183 కోట్లు లబ్ది కలిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఎమ్మిగనూరు మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి లో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2025- 26 మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి 3 విడతలుగా 20 వేల రూపాయలు అందించడం జరుగుతోందన్నారు.. అందులో భాగంగా ఈరోజు మొదటి విడత కింద రైతుల ఖాతాల్లో 7 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2 లక్షల 70 వేల ఎకరాల్లో పంటలు సాగవుతోందని, 9 వేల 264 క్వింటాళ్ళ విత్తనాలను, ఎరువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.. యూరియాకు ఇంకా డిమాండ్ ఉందని, ప్రస్తుతం అన్ని రైతు సేవా కేంద్రాల్లో, పాక్స్ లో యూరియాను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.. వ్యవసాయంలో రైతులు నూతన టెక్నాలజీని వినియోగించుకొని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్ళాలని కలెక్టర్ రైతులకు సూచించారు..ఒకప్పుడు మనమందరం సేంద్రియ ఎరువులతోనే పంటలు పండించే వాళ్ళమని, కాలక్రమేణ ఎరువులు వేయడం, పురుగుల మందు చల్లడం లాంటివి చేస్తున్నామన్నారు.. వాటి ద్వారా పంట పెరిగినప్పటికీ, ఆరోగ్యానికి చాలా హానికరంగా మారిపోయిందన్నారు.. అందువల్ల మరల సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలన్నారు.... యూరియా ను తగ్గించి నానో ఎరువుల వాడకానికి అలవాటు పడాలన్నారు.. జిల్లాలో న్యాచురల్ ఫార్మింగ్ కింద లక్ష 32 వేల ఎకరాలలో సాగు లక్ష్యం కాగా 52 వేల ఎకరాల్లో నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు... పంటల సబ్సిడీ, పంటల ఇన్సూరెన్స్, అన్నదాత సుఖీభవ తదితర పథకాలకు ఈ క్రాప్ ఆధారంగా డేటా తీసుకోవడం జరుగుతుందన్నారు.. అందువల్ల రైతులందరూ ఖచ్చితంగా ఈ కేవైసీ చేయించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు.. డ్రోన్ టెక్నాలజీ ని ఉపయోగించుకుని రైతులు లబ్ది పొందాలని కలెక్టర్ రైతులను కోరారు..జిల్లాలో 35 మందికి డ్రోన్స్ ని మంజూరు చేయడం జరుగుతోందన్నారు. డ్రోన్ ను ఉపయోగించడం వల్ల కొంతమందికి ఉపాధి రావడంతో పాటు ఇన్వెస్ట్మెంట్ తగ్గుతుందన్నారు.. జిల్లాలో రైతులు హార్టికల్చర్ పంటల సాగు ను పెంచాలన్నారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ ను బట్టి, వ్యవసాయ అధికారుల సలహాలను తీసుకుని రైతులు పంటలు సాగు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ 3 వేల 500 క్యూసెక్కుల మేరకు వెడల్పు చేయడం జరిగిందని, తద్వారా జిల్లాలో నీటి పారుదల సౌకర్యం పెరుగుతుందన్నారు. అలాగే 68 ట్యాంక్ లను పూర్తిగా నింపడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది కూడా గాజుల దిన్నె ప్రాజెక్ట్ కు కూడా నీటిని వదలడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు..సబ్ కలెక్టర్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ది కి సంబంధించిన మెగా చెక్కును రైతులకు అందచేశారు... అదే విధంగా రైతులకు విత్తన సంచులను అందించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ను కలెక్టర్ పరిశీలించారు.. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు మార్కెట్ చైర్మన్ మల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, తహసిల్దార్ శేషఫణి, తదితరులు పాల్గొన్నారు...

# మా పరిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు..





**రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**జొహరాపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్**

**ఇంటింటికీ తిరిగి ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించిన మంత్రి టి.జి భరత్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

తమ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని జొహరాపురంలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివ ృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశామని, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. అర్హులందరికీ పింఛన్లు 1వ తేదీనే అందిస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివ ృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో జరుగుతున్న మంచి పనుల వల్ల ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలందరూ మెచ్చుకుంటున్నారని చెప్పారు. చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా అమలు చేశామన్నారు. సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నాయకులందరం భాగస్వాములై ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివ ృద్ధిని వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు చెప్పిన సమస్యలను తెలుసుకొని వీటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**కళాశాల ప్రిన్సిపల్, కె.వి. సుబ్బారావు**

మైదుకూరు ఆగస్టు 2 పల్లె వెలుగు మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కెవి సుబ్బారావు తెలిపారు. కళాశాలలో సివిల్ ఎలక్ట్రికల్ తదితర కోర్సులు ఖాళీ సీట్లు భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఈనెల 5వ తేదీ ఉదయం 9 .30గంటల నుండి స్వీకరిస్తామన్నారు కేటగిరి వారిగా 4700 రూపాయలు వరకు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 5 నకళాశాలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్ కు అన్ని ఒరిజినల్ పత్రాలతో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో ఉదయం 10 గంటలకు స్వయంగా హాజరు కావాలన్నారు. పాలిసెట్ 2025లో ఉత్తీర?త సాధించిన వారికి ప్రాధాన్యత కల్పిస్తామని 10వ తరగతి పాస్ అయినా విద్యార్థులు కూడా స్పాట్ అడ్మిషన్లు ప్రక్రియలు పాల్గొన వచ్చునని తెలిపారు . పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష రాయని వారు కూడా అర్హులన్నారు. సెల్ నెంబర్7075922670 ను సంప్రదించగలరు తెలిపారు.



## చెప్పు రూపంలో కబళించిన మృత్యువు





బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 2 : నింద లేనిదే బొంది( ప్రాణం) పోదు అని పెద్దలు అంటూ ఉంటారు. మ ృత్యువు ఏ రూపాన వచ్చి హరించుకొని పోతుందో ఎవరికీ తెలియదు. ఇక్కడ మాత్రం చెప్పు రూపంలో ఓ యువకుడిని మ ృత్యువు బలితీసుకుంది. బండి ఆత్మకూరుకు చెందిన ఆటో డ్రైవర్ ముర్తుజావలి కుమారుడు మూర్తుజావలి హుస్సేన్ ( వలి -22) శుక్రవారం సాయంత్రం బండి ఆత్మకూర్ దర్గా వద్ద ఆటోను కడుక్కునేందుకు వచ్చాడు. ఆటో కడుక్కునే ప్రయత్నం చేస్తుండగా కాలికి ఉన్న చెప్పు జారిపోయి నీటిపై తేలింది. దీంతో ఆటో కడుగుతున్న వలి చెప్పుకోసమని ముందుకు వెళ్లాడు. పాపం! చెప్పు రూపంలో తనను మ ృత్యువు ఆహ్వానిస్తూ ఉందని గుర్తించలేకపోయాడు. చెప్పుకోసమని ముందుకు వెళుతూ కుందూ నది మధ్యకు వెళ్లి గల్లంతయ్యాడు. దాదాపు 17వేల క్యూసెక్కులతో ఉధ ృతంగా ప్రవహిస్తున్న కుందునది దాటికి వలి నీట మునిగి కొట్టుకొని పోయాడు. దీంతో వలి గల్లంతైన విషయంపై భిన్నమైన కథనాలు వినిపించాయి. ఆటో కడిగే సమయంలోనే కొందరు మిత్రులు వచ్చి వలిని తీసుకు వెళ్లారని వదంతులు వ్యాపించడంతో సదరు వ్యక్తులను పోలీసులు పిలిపించి విచారించి పంపించి వేశారు. తర్వాత బంధువులు స్నేహితులు ముందు వెంట కోయిలకుంట్ల ప్రాంతం వరకు గాలింపు చర్యలు చేపట్టారు.నీట మునిగిన వలి మ ృతదేహం శనివారం సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో కాకనూరు బ్రిడ్జి వద్ద కనిపించింది. కొందరు వ్యక్తులు అక్కడ శవాన్ని ఆపే ప్రయత్నం చేసినప్పటికీ శవం నది వెంట కొట్టుకొని పోయింది. నంద్యాల మండలం భీమవరం వాగు వద్ద శవం కొట్టుకొని వస్తూ ఉందని తెలిసి హెడ్ కానిస్టేబుల్ నరసింహులు కానిస్టేబుల్ మనోహర్ మ ృతుడి బంధువులు నందమూరి నగర్ వద్ద కాపు కాశారు. అప్పటికి కూడా ఆచూకీ లభించకపోవడంతో తిరిగి భీమవరం వంతెన వద్దకు చేరుకున్నారు. ఎస్ఐ జగన్మోహన్ అక్కడికి చేరుకొని గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం డ్రోన్ సిబ్బందిని రప్పించి డ్రోన్ ద్వారా వలి మ ృతదేహం ఆచూకీ కొరకు గాలింపు చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికీ ఫలితం లభించకపోవడంతో ఆదివారం పడవలను తెప్పించి గాలింపు చర్యలు చేపట్టాలని పోలీసులు నిర?యించుకున్నారు.

## వైయస్సార్సీపి రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రటరీగా క్రిష్ణారెడ్డి



మహానంది పల్లె, వెలుగు మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన వైయస్సార్సీపి నాయకులు ఏవి. క్రిషా?రెడ్డి రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పార్టీ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రటరీగా పదవి అప్పజెప్పినందుకు వైయస్సార్సీపి పార్టీ బలోపేతం చేయడానికి క ృషి చేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డిలకు క ృతజ్ఞతలు తెలిపారు.

## కోదండరామాలయ దేవాలయంను దర్శించుకున్న కర్నూలు అధ్యక్షుడు బిజెపి అక్కమ్మతోట రామక ృష్ణ





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పెద్దతుంబలం మండలం, పెద్దతుంబలం గ్రామంలో నక్షత్ర ఆకారంలో ఉన్న పురాతన కోదండరామాలయ దేవాలయంను, కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామక ృష్ణ సందర్శించడం జరిగింది. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి దేవాలయం యొక్క పూర్తి మరమ్మతులు చేసి, పూర్తి సహాయ, సహకారాలు అందిస్తాము అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్యవర్గ సభ్యులు యువరాజు, జిల్లా కార్యదర్శి ఉసేన్నప్ప యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేంద్ర మరియు జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం పరిషత్ కార్యాలయంలో శనివారం నాడు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖ అధికారులపై సమీక్ష గురించి మీటింగ్ నిర్వహించారు, ఎంపీడీవో వాసుదేవ గుప్తా తాసిల్దార్ వెంకటరమణ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ, రెవిన్యూ, వైద్య, మిషన్ భగీరథ, ఉపాధి హామీ, వెలుగు,తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ,జిల్లా కో ఆప్షన్ సభ్యులు, గడివేముల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణ రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు,సర్పంచులు, ఎంపీటీసీలు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా ప్రగతికి పాటుపడాలి







## నగరపాలక సర్వసభ్య సమావేశంలో మంత్రి టీజీ భరత్ రూ.29.58 కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు రాజకీయాలకు అతీతంగా పనిచేద్దామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మంత్రి భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ పి.విశ్వనాథ్ హాజరయ్యారు. 31 అజెండా అంశాలపై చర్చించారు. రూ..29.58 కోట్ల నిధుల ఖర్చుకు పచ్చజెండా ఊపారు. పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. అజెండా అంశాలపై చర్చించి, పలు సూచనలు చేశారు. ఇటివల సంతోష్ నగర్ వద్ద ప్రధాన పైప్‌లైన్ లీకేజీల కారణంగా తాగునీటి సరఫరాకు ఏర్పడిన ఆటంకాలపై చర్చించారు. ఈ సందరరేగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. సుదీరె కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించామని, అభివృద్ధి పనులను జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ కలిసి రావాలని కోరారు. నగరాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. కాగా అనివార్య కారణాల వల్ల సభ వాయిదా పడింది.

**ఆమోదించిన తీర్మానాల్లో కొన్ని..**

1. 15వ ఆర్థిక సంఘం 2023-24 రెండో విడత కింద రూ.16,26,98,725/- కోట్లతో అభివృద్ధి పనుల ప్రణాళికను ఆమోదించారు.

2. మునగాలపాడు 15 యంఎల్‌డి నందు ప్రతిరోజు బ్యాక్ వాష్ చేయుటకు, ఆలమ్ %ుఽ% క్లోరిన్ రా వాటర్ %ుఽ% క్లియర్ వాటర్ నిర్వహణకు రూ.1.09 కోట్లు కేటాయించారు.

3. 2వ వార్డ్ ఖల్లా వీధి నందు సిసి రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయింపు.

4. 4వ వార్డు మంగలి వీధి నందు కమ్యూనిటీ హాల్ రూ.50 లక్షలు మంజూరు.

5. 5వ వార్డ్ ఓల్డ్ ఈద్గా, బాంబో స్ట్రీట్ , కుమ్మరి స్ట్రీట్ నందు సిసిరోడ్లు, సిసి డ్రైన్లు రూ.50.00 లక్షలు కేటాయింపు.

6. 50వ వార్డు కొత్తపేట నందు పైపు లైన్ వేయుటకు రూ.30 లక్షలు కేటాయింపు.

7. 19వ వార్డు మారుతి నగర్ నందు రూ.50 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి ఆమోదం.

8. 19వ వార్డు సోమిశెట్టి నగర్ నందు సిసి రహదారి నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయింపు.

9. 20వ వార్డు నందు వాసవి నగర్, జయరాం నగర్ సిసి రహదారి నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయింపు.

10. 21వ వార్డు ఎఫ్‌సిఐ కాలనీ 1, 2 ప్రాంతాల్లో డబ్లూబియం రహదారుల నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయింపు.

11. 27వ వార్డు ఆదిత్య నగర్ నందు ముస్లిం స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.50 లక్షలు కేటాయింపు.

12. 28వ వార్డు లక్ష్మీపురం నందు సిసి డ్రైన్, సిసి రోడ్డును రూ.50 లక్షలు మంజూరు చేశారు.

13. 29వ వార్డు అరుణ నగర్, సాయినాథ్ నగర్, విజయ నగర్, మహ్మద్ నగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేశారు.

14. 30వ వార్డు శరీన్ నగర్ నందు సిసి డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 40 లక్షలు కేటాయింపు.

15. 34వ వార్డ్ కృషా?రెడ్డి నగర్, బృందావన్ నగర్ ప్రాంతాల్లో సిసి డ్రైన్, సిసి రోడ్డు రూ.60 లక్షలు కేటాయింపు.

16. 36వ వార్డు పెద్దపాడు నందు సిసి డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 50 లక్షలు కేటాయింపు.

17. 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ నందు ఎబినైజర్ చర్చి వద్ద సిసి డిస్పోజల్ డ్రైన్ నిర్మాణానికి రూ. 60.00 లక్షలు కేటాయింపు.

18. 13 సంవత్సరాల క్రితం పెంచిన ట్రేడ్ లైసెన్స్ రుసుములను, 346 రకాల వ్యాపారస్తులు విభజించి పెంపునకు ఆమోదం తెలిపారు.

19. పారిశుద్ధ్య పనులను చేపట్టేందుకు కార్మికులకు అవసరమైన అప్రాన్స్, మాస్కులు, చేతి గ్లౌజ్‌లు, రైన్ కోట్స్, గొడ్డలి, కొడవలి వంటి పనిముట్లు కొనుగోలు చేయడానికి రూ.82.50 లక్షలు మంజూరు చేశారు.

20. అభివృద్ధి పనులను పర్యవేక్షణలో భాగంగా 44 వాకిటాకిలను కొనుగోలు చేయడానికి రూ.19.50 లక్షలు మంజూరు చేశారు.

21. 3 స్లీపింగ్ మిషన్ల నిర్వహణ ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు అవసరమైన రూ.1.23 కోట్లు ఖర్చుకు ఆమోదం తెలిపారు.

22. 2వ వార్డు గడియారం ఆసుపత్రిని అభివృద్ధి చేసి, ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిర్వహించేందుకు ముందుకొచ్చిన క్రెడాయ్ సంస్థకు నిర్వహణ బాధ్యతలను బదలాయింపునకు ఆమోదం తెలిపారు.

23. 8వ వార్డు పెద్ద పడఖాన, దండిగేరి నందు సిసి రోడ్లు, సిసి డ్రైన్ నిర్మాణానికి రూ. 22 లక్షలు మంజూరు చేశారు.

24. 12వ వార్డు వడ్డేగేరి నందు సంగం ఆఫీస్ ఎదురు లైను నందు సిసి డ్రైన్, రహదారి నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించారు.

25. 17వ వార్డు ఏ.క్యాంపు నుండి కిమ్స్ ఆసుపత్రి వరకు డిస్పోజల్ డ్రైన్ నిర్మాణానికి నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయించారు.

26. 23వ వార్డు నందు రూ.52 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

27. 23వ వార్డు శ్రీరామ్ నగర్ నందు రూ.51 లక్షలతో సిసి రహదారి, డ్రైనేజీ కాలువ నిర్మాణానికి పచ్చజెండా ఊపారు.

28. 24వ వార్డు కల్వరి చర్చి సమీపంలో రూ.51 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

# వార్డులకు నోడల్ అధికారుల నియామకం

## 52 వార్డులకు 15 మంది పర్యవేక్షక అధికారులు

## ప్రతిరోజూ వార్డులను సందర్శించి నివేదికలు ఇవ్వాలని ఆదేశం

## ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ పి.విశ్వనాథ్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో పరిపాలన సౌలభ్యంలో భాగంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, అభివృద్ధి పనులు, ఆక్రమణలు తొలగింపు, సి %ుఽ% డి వేస్ట్ మేనేజ్మెంట్, తదితర పనులు, కార్యక్రమాల పర్యవేక్షణకు నగరపాలక కమిషనర్ ప్రత్యేక అధికారులను నియమించారు. ఒక్కొక్క అధికారికి కొన్ని వార్డులు కేటాయించి, వాటికి నోడల్ అధికారిగా వ్యవహరించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతిరోజు ఉదయం 7:30 నుండి 9 గంటల వరకు శానిటేషన్, ప్లానింగ్, అమినిటీస్ కార్యదర్శులతో కలిసి కేటాయించిన వార్డులను సందర్శించాలని, సాయంత్రం 5 లోపు ఆయా వార్డుల్లో అభివృద్ధి పనుల పురోగతి, కార్యక్రమాల అమలు స్థితిగతులను నివేదికలు సమర్పించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

**నోడల్ అధికారి - వార్డులు**

1. కె.ఎం.డి.జునైద్ (రెవెన్యూ అధికారి) - 1, 2, 3, 52
2. జి.మనోహర్ రెడ్డి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) - 4, 5, 6, 7
3. యస్.అంజాద్ బాష (టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్) - 17, 18
4. డి.క్రిష?లత (డిఈఈ) - 8, 9, 10, 11
5. కె.జనార్దన్ (ఏఈ) - 12, 13, 46, 47
6. జి.గిరిరాజు (డిఈఈ) - 14, 15, 16
7. టి.వెంకటేశ్వర్లు (సీనియర్ ఎంటమోలాజిస్ట్) - 42, 43, 44, 45
8. సి.వి.ఆర్. వైష?వి (ఏఈ) - 48, 49, 50, 51
9. గంగాధర్ (డిఈఈ) - 22, 23, 24, 25
10. సి.నరేష్ కుమార్ (డిఈఈ) - 19, 20, 21
11. ఇ.ప్రవీణ్ కుమార్ రెడ్డి (ఏఈ) - 26, 27 %ుఽ 29, 30, 31
%12. డాక్టర్ బి.మల్లన్న (వెటర్నరీ సర్జన్) - 28, 32
13. ఆర్.భాను ప్రతాప్ (ఏఈ) - 33, 34, 35
14. కె.విజయలక్ష్మి (హార్టికల్చర్ ఏడి) - 36, 37 41
15. టి.అబ్దుల్ వాజిద్ (ఇంచార్జి రెవెన్యూ అధికారి) - 38, 39, 40

# టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు

## టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బిర్రు గుర్రప్ప

**జమ్మలమడుగు ఆగస్టు 2 పల్లె వెలుగు** దేవగుడి గ్రామంలో టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బిర్రు గుర్రప్ప అలియాస్ బిర్రు సంతోష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు జిల్లా అధ్యక్ష పదవి రావడానికి సీఎం చంద్రబాబు నాయుడితో మాట్లాడి ఇప్పించిన భూపేష్ రెడ్డికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలియజేశారు. బిర్రు గుర్రప్ప రాజకీయ ప్రస్థానం ఇలా మొదలైంది బిర్రు గుర్రప్ప అలియా స్ సంతోష్ తండ్రి పేరు బిర్రు సత్యం ఈయన జమ్మలమడుగు టౌన్ దిగువపట్నం లో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఈయన 1992 సంవత్సరంలో క్రియాశీల కార్యకర్తగా పార్టీ సభ్యత్వం పొందినారు. ఆ తర్వాత 1994 నుండి 1996 వరకు బూత్ కన్వీనర్ గా పని చేశారు. తర్వాత ఆయన 1996 నుండి 1998 వరకు మండల తెలుగు యువత కార్యదర్శిగా మరియు జమ్మలమడుగు మండల రెవెన్యూ ఫుడ్ కమిటీ సభ్యునిగా సేవలందించారు. 1998 నుండి 2002 వరకు జమ్మలమడుగు మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమితులయ్యారు. 2002 నుండి 2006 వరకు జిల్లా పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శిగా జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా పలుమార్లు సేవలందించారు. 2006 నుండి 2009 వరకు తెలుగు యువత జిల్లా కార్యవర్గ సభ్యునిగా ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిశీలకునిగా పనిచేశారు. 2009 నుండి 2014 వరకు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా రైల్వే కోడూరు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో పెనగలూరు మండల ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. 2014 నుండి 2019 వరకు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా ఉంటూ రాజంపేట నియోజకవర్గ పరిశీలకునుగా ఉన్నారు. 2019 నుండి 2024 వరకు జమ్మలమడుగు నియోజకవర్గంలో సీనియర్ నాయకుడుగా అనేక ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటాలలో పాల్గొనడం ఈయన ముందున్నారు. 2025వ సంవత్సరంలో ఈయన చేసిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వంలో ఈయన చూపిన చొరవకు సేవలను పార్టీ గుర్తించి ఈయనకు టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షునిగా చంద్రబాబునాయుడు మొన్న ప్రకటించిన విషయం అందరికీ తెలిసినదే.



# గూడూరులో అన్నదాత సుఖీభవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు



**గూడూరు పల్లె వెలుగు ఆగస్టు 2** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతుల శ్రేయస్సు కోసం ప్రారంభించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమం కోడుమూరు నియోజకవర్గం గూడూరులో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతే ఈ దేశానికి వెన్నెముక రైతు బాగోగులు చూసుకోవడం మన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో పాటు ప్రజాప్రతినిధుల పాత్ర కూడా కీలకమని ఆయన అన్నారు రైతుల భద్రత అభివృద్ధి మరియు ప్రభుత్వ పథకాల ద్వారా లభించే లాభాలపై వివరించారు

## 6.5 కోట్ల రూపాయలు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతు బ్యాంకు ఖాతాకు జమ- జి మల్లేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి, సి బెళగల్.



**సి బెళగల్ పల్లెవెలుగు ఆగస్టు 2** సి బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రతి సంవత్సరం అందించే పెట్టుబడి సహాయం కింద సి.బెళగల్ మండలంకు (6.51) ఆరు కోట్ల యాభై ఒక లక్షల రూపాయలు పెట్టుబడి సాయం కింద ఈ సంవత్సరం రైతులకు అందిస్తుందని తెలియజేశారు. మొదటి విడుతలో భాగంగా పిఎం కిసాన్ 2000 రూపాయలు మరియు అన్నదాత సుఖీభవ పథకం కింద 5000 మొత్తం 7000/- రూపాయలు, అదేవిధంగా రెండో విడతలో కూడా ?7,000/- మూడవ విడుతలో వచ్చేసి 6000/- మొత్తం సంవత్సరం గాను మూడు విడతలుగా రైతులకు 20000/- వేల రూపాయల చొప్పున అందించనున్నారని వ్యవసాయ అధికారి ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు. అదేవిధంగా సి బెళగల్ మండలంలో మొత్తం అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ కి సంబంధించిన అర్హులు 10133 మంది రైతులు ఉన్నారని తెలియజేశారు. అదేవిధంగా సి.బెళగల్ మండలంలోని రెవెన్యూ గ్రామాల పరంగా రైతులకు మాల సోమాపురం 67 మంది కు 34 లక్షల రూపాయలు, బురాన్ దొడ్డి గ్రామం 1185 మంది కి 0.83 లక్షలు , సి బెళగల్ గ్రామం1849 మంది కి 1.29 లక్షలు, కంబదహాల్ గ్రామం 521మంది కి 0.365 లక్షలు, బ్రాహ్మణ దొడ్డి 1485 మంది రైతులకి 1.04 లక్షలు, కొత్తకోటకు 688 మందికి 0.482 లక్షలు, పలుకు దొడ్డి 680 మంది కి గాను 0.47 లక్షలు, గుండ్రేవుల 1210 కి గాను 0.847 లక్షలు, పోలకల్ గ్రామం1494 కి గాను 1.46 లక్షలు, కొండాపురం 954 కి గాను 0.668 లక్షలు రూపాయలు మొదటి ఏడాది కింద రైతులకు పెట్టుబడి సహాయం కింద మొత్తానికి ఆరు కోట్ల 51 లక్షల రూపాయలు అందిస్తున్నారని వ్యవసాయ అధికారి తెలియజేశారు. అదేవిధంగా కౌలు రైతులకు కూడా త్వరలో ఈ పంట నమోదు అయిపోయిన వెంటనే వారికి కూడా రెండు విడతల్లో 10000/- చొప్పున,20000/- కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ కి సంబంధించిన డబ్బును చెల్లిస్తారని తెలియజేశారు.

# కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్...





**భూపాలపల్లి ఆగస్టు 02 పల్లె వెలుగు ప్రతినిధి:** రేగొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) ను ఆకస్మికంగా సందర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి భోజనం,వసతి,విద్యా ప్రమాణాలు,బోధన గుణన్య వంటి అంశాలపై విద్యార్థులను,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసిందని,విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు అని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేనీ వారు ఇప్పుడు హాస్టల్ సందర్శించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.పాఠశాలలో కొరతలున్న వసతులు, మౌలిక సదుపాయాలపై స్పందించిన ఆయన, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి అని సూచించారు.భవిష్యత్‌లో ఇలాంటి పాఠశాలల పరిరక్షణపై మరింత శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య,పిఏసిఎస్ చైర్మన్ విజ్ఞాన్ రావు, ఏనుగు రవీందర్ రెడ్డి,మేకల బిక్షపతి,సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతల ముందస్తు అరెస్టులు

**అచ్చంపేట పల్లె వెలుగు న్యూస్** ఉమామహేశ్వర దేవాలయ అభివృద్ధి కోసం, జరుగుతున్న దోపిడీకి నిరసనగా అచ్చంపేట మండలం నుంచి ఉమామహేశ్వరం వరకు నిర్వహించబోయే పాదయాత్రలో పాల్గొనబోయిన బీజేపీ నాయకులను పోలీసులు ఉదయాన్నే ముందస్తుగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం అని నాయకులు తెలిపారు. ఇది ప్రజాస్వామ్య హక్కులను అణిచివేయడమే కాకుండా హిందూ ధర్మాన్ని అవమానపరచడమే. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అరెస్టులను ఉపసంహరించుకుని పాదయాత్రకు అనుమతించాలి. లేదంటే బీజేపీ ఉద్యమ కార్యాచరణ చేపడుతుంది అని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేణయ్య, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూర్ జానకి, బీజేపీ అచ్చంపేట టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి, బిజెపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అఖిల్ రెడ్డి, బిజెపి నాయకులు కార్తీక్ రెడ్డి, చందులాల్ , శివ చంద్ర, అమర్, చైతన్య వారి ముందస్తు అరెస్ట్ చేశారు.



## రైతులకు సౌకర్యాలు,గౌరవం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం :మంత్రి శ్రీధర్ బాబు





**భూపాలపల్లి ఆగస్టు 02 పల్లె వెలుగు ప్రతినిధి:** రైతులకు సౌకర్యాలు, గౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.శనివారం మల్హర్ మండలంలోని తాడిచర్ల గ్రామంలో పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంబోత్సవాలు చేశారు.ఈ సందఠరేగా మంత్రి మాట్లాడుతూ మల్హర్ మండలంలో తాడిచర్ల ప్రధాన కేంద్రంగా ఉందని తెలిపారు. ఈ గ్రామంలో రైతుల సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతోందిని పేర్కొన్నారు. ఈ క్రమంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన సహకార సంఘ కార్యాలయం, గోదాం భవనం, రూ.25 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం, రూ.7.80 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి రైతు వేదిక వరకు నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, రూ.3.5 లక్షలతో పిఎసిఎస్ వద్ద నిర్మించనున్న ఆర్చిగేట్ నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయ ప్రహరి గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.తాడిచెర్ల గ్రామాన్ని ప్రధాన కేంద్రంగా ఉందని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. సహకార సంఘం కార్యాలయం ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంత రైతులకు బ్యాంకు సేవలు, వ్యవసాయ రుణాలు మంజూరు సులభతరం అవుతుందన్నారు. బ్యాంకులో లాకర్లు వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాడిచర్ల

గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం.కసరత్తులు క ృషి చేస్తుందని, తాడిచెర్ల సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుందని వెల్లడించారు.తాడిచర్ల జూనియర్ కాలేజీలో చదువుకున్న విద్యార్థులు ప్రదానంగా బాలికలు పట్టణాలకు వెళ్లి ఉన్నత చదువుతున్నారని అభినందించారు. అధునాతన హంగులతో గ్రంథాలయం ఏర్పాటు ద్వారా విద్యార్థులకు, ప్రజలకు అవసరమైన పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ వనరులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లభించని వారి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం పెద్ద ఎత్తున రేషన్ కార్డులు, పాత రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల నమోదు పెద్ద ఎత్తున చేపట్టినట్లు తెలిపారు. తొమ్మిది రోజుల్లో రైతులకు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా ద్వారా అందించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు చేపట్టామని వెల్లడించారు.ఈ కార్యక్రమాలల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, సింగిల్ విండో చైర్మన్ ఇరా ేమొండయ్య, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు, మహాదేవపూర్ ఏడీఏ శ్రీవ్యాల్, తహసీల్దార్ రవి,పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి :జిల్లా కలెక్టర్

### ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**భూపాలపల్లి ఆగస్టు 02 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు.శనివారం తాడిచర్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారు.ఈ సందఠరేగా కలెక్టర్ రాహుల్ శర్మ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి అందిస్తున్న వైద్యం, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, వైద్య సేవలు గురించి ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, శానిటేషన్ పరిస్థితులు, రికార్డుల నిర్వహణ, ఓపి రిజిస్టర్ తదితర అంశాలను సమీక్షించారు.ఆరోగ్య కేంద్రంలో వైద్యులు,సిబ్బంది సమయానికి హాజరవుతున్నారా? రోగులకు తగిన వైద్యం అందించబడుతుందా అనే అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు తొలగించి మొక్కలు నాటాలని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా,ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవు

### మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ




**భూపాలపల్లి ఆగస్టు 02 పల్లె వెలుగు ప్రతినిధి:** మీ సేవా ద్వారా అందించే పౌర సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవని ఈడీఎం శ్రీకాంత్ స్పష్టం చేశారు.శనివారం కాటారం మండల కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందఠరేగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు.ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం తెలిపారు.మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వహకులను ఆదేశించారు.

## నీతి అయోగ్ అవార్డులు జిల్లాకు రావడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం





### రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన జయశంకర్ జిల్లా జిల్లా మెరుగైన ఫలితాలు సాధనలో ముందు

**భూపాలపల్లి ఆగస్టు 02 పల్లె వెలుగు ప్రతినిధి:** నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంపూర?త అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమం శనివారం హైదరాబాద్‌లోని రాజ్ భవన్ లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిషు? దేవ్ వర్మ పాల్గొన్నారు.ఈ అవార్డులు నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆస్పిరేషనల్ జిల్లాలు మరియు ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన జిల్లాలు, మండలాను ఎంపిక చేసినట్లు గవర్నర్ తెలిపారు.సంపూర?తా అభియాన్ లో మెరుగైన ఫలితాలు సాధించినందుకు భూపాలపల్లి

జిల్లాకు నీతి అయోగ్ అవార్డులు ప్రటించినట్లు తెలిపారు. నీతి ఆయోగ్ నిర్దేశించిన పారామీటర్లు మేరకు లక్ష్య సాధలో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంతో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు.నీతి అయోగ్ అవార్డులు జిల్లాకు రావడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. సమిష్టి క ృషికి లభించిన గౌరవమని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి అయోగ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంపూర?తా అభియాన్ కార్యక్రమంలో జిల్లా మెరుగైన ఫలితాలు సాధనలో ముందుందని ఆయన తెలిపారు. సంపూర?తా అభియాన్ లో భాగంగా రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన మన జిల్లా మూడు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. జిల్లాలోని మహాముత్తారం, పలిమెల బ్లాక్స్ ను యాస్పి రేషనల్ బ్లాక్ గా ఎంపిక చేసి ఆయా మండలాల్లో చేస్తున్న అభివ ృద్ధికి మూడు అవార్డులు వచ్చినట్లు తెలిపారు. గఠిణేులకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, పాఠశాలలకు విద్యుత్ సదుపాయం, స్వయం సహాయక సంఘాలకు వ ృత్తి శిక్షణ.కార్యక్రమాలు నిర్వహించడం, భూసార పరీక్షలు చేయడం, గఠిణేులను 100 శాతం ఏఎన్సీ నమోదులు చేయడం వంటి విభాగాల్లో మంచి ఫలితాలు సాధించడంతో జిల్లాకు సిల్వర్ మెడల్స్ ప్రకటించారని ఆయన తెలిపారు. చేసిన సేవలకు మన జిల్లాకు రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు లు మరింత బాధ్యతను పెంచాయని రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో మన జిల్లా అభివ ృద్ధిలో రోల్ మోడల్ గా నిలిపేందుకు అన్ని శాఖలు అధికారులు సిబ్బంది సమన్వయంతో క ృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ రామ క ృషా? రావు, కార్యదర్శులు దాన కిషోర్, బుద్ధ ప్రకాష్ జ్యోతి, సెరా ే సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తే ఎక్కడైనా ప్రజల మన్నలను పొందుతారు

### - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**భూపాలపల్లి ఆగస్టు 02 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడైనా నిబద్ధతతో పని చేస్తే తప్పక ప్రజల మన్నలు పొందుతారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సురేఖ మండల సమైక్య ఏపిఎం శ్రీధర్ రెడ్డి బదిలీ కాగా బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వీడ్కోలు పలికారు. ఈ క్రమంలో శ్రీధర్ రెడ్డికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందఠరేగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని అన్నారు.శాయంపేట మండలంలో సుదీఠంగా పనిచేసిన శ్రీధర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, మారపల్లి రాజేందర్, మారపల్లి వరదరాజు, గజ్జి ఐలయ్య, లడే రాజ్ కుమార్, మారపల్లి కట్టయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బాట స్థలాన్ని బర్ల ఫామ్ గా మార్పు.

### ఓదేలు స్వంత అన్నా మాకు భూమి విక్రయించాడు. ఆ స్థలాన్ని ఖాళీ చేపించాలని మున్సిపాలిటీ కి పిర్యాదు.? ఇందులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ కు ఎలాంటి సంబంధం లేదు.? విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ముంజూర్ నగర్ బాధితులు.

**భూపాలపల్లి ఆగస్టు 02 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని ముంజూర్ నగర్ లో రెండు రోజుల క్రితం కురాకుల ఓదెలు-లలిత దంపతులు తను బర్ల కోసం వేసికున్న షెడ్డు తమ భూమిలో నే ఉన్నాయని భూభాధితుల పేర్కొన్నారు. శనివారం రోజు భూపాలపల్లి ప్రెస్ క్లబ్ లో ఆ భూమికి సంబందించిన డాకుమెంట్స్ పత్రాలతో వివరాలను వెల్లడించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి పత్రలు లేకున్నా తాము కొనుగోలు చేసిన రోడ్డును కబ్జా చేసి ఓదేలు షెడ్డు నిర్మించడని అన్నారు. అయితే ఆ భూమికి సంబంధించి 2010లో కొనుగోలు చేసిన దొంతుల వేణుమాధవ్ సర్వే నెంబర్ 192లో అట్టి భూమినికూరకుల రాజయ్య దగ్గర కొనుగోలు చేయడం జరిగిందని పేర్కోన్నారు. వేణు మాధవ్ నుండి 2015లో 31గుంటల భూమిని మేకల రమేష్ కొనుగోలు చేసుకునిరిజిస్ట్రేషన్ చేసుకున్నామని అన్నారు. ఆ భూమి కొనుగోలు అగ్రిమెంట్ లో మెయిన్ రోడ్డు నుండి 33 ఫీట్ల దారిని తీసి ఇఛ్చారేని తెలిపారు. అప్పటి నుండి ఓదేలు దారి భూమిలో బర్ల ఫామ్ వేసుకొని తమను ఇంబందులు గురి చేస్తున్నారని అన్నారు. దింతో జిల్లా ఎస్పీకి, మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేయడంతో సరైన సర్వే చేసి అభూమి రోడ్డుకు పక్కనే ఉన్న పాఠశాలకు సంబంధించిన రోడ్డు అని నిర్ధారించి, అషెడ్డును కులగొట్టాడం జరిగిందన్నారు. అయితే దీన్ని అదును చేసుకొని స్థానిక ఎన్నికల్లో మెప్పుకోసం, కొంతమంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి కలిసి కురాకుల ఓదెలు- లలిత దంపతులనుతప్పుదోవ పట్టించి ఎమ్మెల్యే నుబాధానాం చేస్తున్నారని అన్నారు. ఆ భూమికి సంబంధించిన దొంతుల వేణుమాధవ్, మేకల రమేష్ ఆ భూమికి సంబంధించిన అన్ని రకాల లింక్ డాక్యుమెంట్లను మీడియా సమావేశంలో చూపించారు. ఈ సమావేశం లో భూభాధితులు టెంట్ రమేష్ రాపర్తి ఆమర్నాథ్, మోగిలి తదితరులు పాల్గొన్నారు.




## ఇటీవల మరణించిన ఎనుముల నారాయణ రెడ్డి గారి కుటుంబాన్ని పరామర్శించిన ... సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు...

**పల్లె వెలుగు న్యూస్** వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామం.. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎనుముల నారాయణ రెడ్డి గారి కుటుంబ సభ్యులను మరియు వారి కుమారుడు ఎనుముల శేఖర్ రెడ్డి గారిని వారి స్వగ్రామం బండోనిపల్లిలో కలిసి పరామర్శించి,వారికి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన.. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు..ఈ కార్యక్రమంలో.. స్థానికులు ఉమాపతి,బిక్షపతి,ఉపేందర్, రవి,సురేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి డిఎన్ఆర్ ఆర్థిక చేయూత

**ఊర్కొండ: పల్లె వెలుగు దినపత్రిక** మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన టప్ప నజీర్ అనారోగ్యంతో మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (%ణచీ=%) గారు మ ృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/- అందజేశారు.

ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ షైబాజ్, %చీూఖ×% మండల అధ్యక్షుడు కైసర్, మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం, నాయకులు మనోహర్ రెడ్డి, రవీందర్ సాగర్, మ్యాకల శ్రీనివాసులు, అమ్ము, జహంగీర్, శంకర్, జంగయ్య, మజీద్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రద్ధ జూనియర్ స్పూర్తి డిగ్రీ కళాశాల బోనాల సంబరాలు





**సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థి దశ నుండే పెంపొందించుకోవాలి, పోతురాజు విన్యాసాలతో,తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా, ముఖ్య అతిథిగా గా హాజరైన ఉద్యమ గాయకులు రజిని సాయి చంద్,రాష్ట్ర హరితసేన అధ్యక్షులు మాధురి వెంకటేష్.**

మేడ్చల్ కీసర ఆగస్టు 02 (పల్లె వెలుగుల పత్రిక) :దమ్మాయిగూడ మున్సిపాలిటీ,కీసర మండల కేంద్రంలోని శ్రద్ధ జూనియర్ మరియు సూర్తీ డిగ్రీ కళాశాలలో బోనాలు,అమ్మవారికి తొట్టెల సమర్పించారు.తెలంగాణ సంస్కృతి సంప్రదయాలతో విద్యార్థులు అమ్మవారికి బోనాలు చేసి,కీసర లో ఊరేగింపుగా తరలివెళ్లి బంగారు మైసమ్మ ఆలయంలో సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ఉద్యమ గాయకులు సాయి చంద్ సతీమణి రజిని,తెలంగాణ రాష్ట్ర హరితసేన అధ్యక్షులు కీసర మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ లు విచ్చేసి కాలేజీ ప్రాంగణంలో మొక్కలు నాటి బోనాల కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బోనమెత్తి విద్యార్థులతో బోనాల పండుగ సంబరాలలో పాలుగోన్నారు.అనంతరంసాయిచందు సతీమణి రజిని మాట్లాడుతూ బోనాల సంబరాల్లో విద్యార్థులుతో కలిసి పాల్గొనడం, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా కళాశాల్లో ప్రాంగణలో మొక్క నాటట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులకు చదువుతుతో పాటు తెలంగాణ సంస్కృతి సంప్రదాయల పట్ల అవగాహన కల్పించడం,సమాజంలో పెరుగుతున్న టెక్నలజిని కూడా వారికి శ్రద్ధ కళాశాల ఆధ్వర్యంలో అందించాలని సూచించారు.మాధురి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సమాజం,సంప్రదాయం పట్ల అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు చేపట్టాలని కళాశాల అధ్యాపకులకు సూచించారు.విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా విద్యపై ద ృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మాదార్, నసిర్, అధ్యాపకులు నర్సింహ,భాస్కర్ ,కీసర మాజీ ఎంపిపి రామరం సుజాత,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, జర్నలిస్ట్ కర్రె గణేష్,భవాని శంకర్,గోరంటి ప్రవీణ్ , చినీంగని బాల్రాజ్,రాగుల గణేష్ ముదిరాజ్,రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్, సుమన్ బన్నీ,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యం :ఎమ్మెల్యే జిఎస్ఆర్

### గత ప్రభుత్వం పాలనలో వైద్యాన్ని నిర్లక్ష్యం



భూపాలపల్లి ఆగస్టు 02 పల్లె వెలుగు ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సందర్శించారు. ఆసుపత్రిలో నూతనంగా రూ. 3 కోట్ల 10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఆధునిక సిటీ స్కాన్ మిషన్ పనులను పరిశీలించారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ఈ యంత్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రిలోని ప్రతి వార్డు తిరుగుతూ రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.రోగులతో మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న వైద్య రంగ అభివ ృద్ధి చర్యల గురించి వివరించారు.రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన సదుపాయాల కల్పనపై వైద్య సిబ్బందితో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని, రాబోవు రోజుల్లో ఈ ఆసుపత్రిని 300 బెడ్స్ కు పెంచుతామని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పాలనలో వైద్యాన్ని నిర్లక్ష్యం చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్య సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ ఆలయా నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ మాజీ వైస్ ఎంపీపీ విరాళాలు



పల్లె వెలుగు దినపత్రిక కడ్తాల్ మండల కేంద్రంలోని ముదిరాజుల ఆరాధ్యదైవమైన అపర? పెద్దమ్మ దేవాలయం నిర్మాణానికి మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తన ట్రస్ట్ 1,50,000 నగదు విరాళాల అందించగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 2,50,000 వేల రూపాయల నగదు విరాళం అందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం భవ్యంగా సాగాలని, భక్తులంతా ఐక్యంగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఆలయం ముదిరాజుల సమాజ ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా నిలవాలని కోరారు. కడ్తాల్ దైవాభివ ృద్ధికి కూడా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం కమ్యూనిటీ పెద్దలు మాట్లాడుతూ పెద్దమ్మ అమ్మవారి ఆశీర్వాదాలు ముదిరాజులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అమ్మవారి ఆలయ అభివ ృద్ధి కోసం జర్పుల దశరథ్ నాయక్ ఆనంద్ చేసిన సహకారం పలువురికి ఆదర్శంగా కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘము అధ్యక్షులు కేశని యాదయ్య ముదిరాజ్, బోల సత్యనారాయణ, బాలయ్య, బుచ్చయ్య, మిగడి జంగయ్య, రాఘవేందర్, హెచ్ఆర్ మహేష్, నర్సింహ, శేఖర్, క ృష?, రమేష్, లాయక్ అలీ, వెంకటేష్, సైదులు పాల్గొన్నారు

# అసెంబ్లీ పాత భవన పునరుద్ధరణ పూర్తిచేయాలి



త్వరలో జరగనున్న శాసనమండలి సమావేశాలను అసెంబ్లీ పాత భవనంలో నిర్వహించేందుకు భవన పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేయాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ, ఆగాఖాన్ సంస్థతో పాటు శాసనసభ అధికారులతో కలిసి ఆయన శనివారం పనులను పరిశీలించారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వర్షాకాల సమావేశాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా పాత అసెంబ్లీ భవనంలోనే మండలి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించినట్టు తెలిపారు.

# మిస్ అయిన మొబైల్ ను బాధితునికి అప్పజెప్పిన మొగుళ్ళపల్లి ఎస్సై బి, అశోక్



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 02 జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో మొగుళ్ళపల్లి మండలంలో నీ రంగాపురం గ్రామకి చెందిన ఇంజంపల్లి రమేష్, తండ్రి పైడయ్య తేదీ 11-03-2025 రోజున సెల్ ఫోన్ మిస్ అవ్వగా మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో అదే రోజు ఫిర్యాదు చేయగా ఎస్సై బి, అశోక్ ఆదేశాల మేరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ఆపరేటర్ జ్యోతి చొరవ తీసుకొని మొబైల్ ఎక్కడ ఉందో సేకరించి ఎస్ఐ కి అప్పజెప్పగా మొబైల్ మిస్ అయిన వ్యక్తికి పోలీస్ స్టేషన్ కి పిలిపించి వారికి అందజేశారు అలాగే మొబైల్ మిస్ చేసుకున్న వ్యక్తి రమేష్ మొబైల్ చేతికి ఇవ్వగా ఆనందం వ్యక్తపరుస్తూ ఎస్సై బి, అశోక్ కు క ృతజ్ఞతలు తెలియజేశారు

# అమెరికా జైలులో తెలంగాణ యువకుడి ఆత్మహత్య

**స్నాప్‌చాట్‌లో 15 ఏళ్ల బాలుడిలా నమ్మిస్తూ అమెరికా బాలికలతో చాటింగ్**

**నగ్న వీడియోలు తీసి పంపేలా ఒత్తిడి, బెదిరింపులు**

**ఏప్రిల్‌లో 35ఏళ్లు జైలుశిక్ష వేసిన అమెరికా కోర్టు**

**గత నెల 26న ఆత్మహత్య.. ఆలస్యంగా వెలుగులోకి**



అమెరికాలోని జైలులో తెలంగాణ యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. బాలికలపై లైంగిక వేధింపులు, అశ్లీల వీడియోల కేసులో 35 ఏళ్ల జైలుశిక్షపడిన ఆయన ఆందోళనతో జైలులోనే ఉరివేసుకున్నారు. మ ృతదేహాన్ని అప్పగించేందుకు అమెరికా అధికారులు నిరాకరించడంతో.. అక్కడే అంత్యక్రియలు పూర్తి చేశారు. గత నెల 26న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్లకు చెందిన కుర్రెముల సాయికుమార్ (31) పదేళ్లుగా అమెరికాలోని ఒక్లహామాలోని ఎడ్మండ్ లో ఉంటున్నారు. రెండేళ్ల క్రితం అక్కడే ఉద్యోగం చేస్తున్న బంధువుల అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. సోషల్ మీడియా మెసేజింగ్ యాప్ 'స్నాప్‌చాట్' ద్వారా బాలికలతో పరిచయం పెంచుకుని, వారిపై లైంగిక వేధింపులకు పాల్పడారని, ఆ బాలికల అశ్లీల వీడియోల (చైల్డ్ పోర్నోగ్రఫీ)ను ఇతరులకు పంపారని ఆయనపై కేసునమోదైంది. స్నాప్‌చాట్‌లో ఆ వీడియోలు షేర్ అవుతున్న ఖాతా ఐపీ (ఇంటర్నెట్ ప్రొటోకాల్) అడ్రస్ ఆధారంగా అమెరికా దర్యాప్తు అధికారులు సాయికుమార్ ను అరెస్టు చేశారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో.. స్నాప్‌చాట్‌లో తాను 13-15 ఏళ్ల బాలుడని నమ్మిస్తూ 18 మంది అమెరికా బాలికలతో చాటింగ్ చేసి, మభ్యపెట్టి.. వారి నుంచి నగ్న, అశ్లీల వీడియోలు సేకరించారని గుర్తించారు. నిరాకరించిన బాలికలను, వారి కుటుంబసభ్యులను చంపేస్తామని, అశ్లీల ఫొటోలు, వీడియోలు బయటపెడతానని బెదిరించాడని తేల్చారు. ఈ మేరకు కోర్టులో చార్జిషీట్ వేశారు. విచారణలో ముగ్గురు బాలికలతో నేరపూరితంగా ప్రవర్తించినట్టుగా సాయికుమార్ అంగీకరించి, తనకు తక్కువ శిక్ష వేయాలని న్యాయమూర్తిని అభ్యర్థించారు.

# కీసర పోలీస్ స్టేషన్ సి ఐ ని కలిసిన కీసర మాజీ వార్డు సభ్యులు రాగుల బాల్ నర్సింహ ముదిరాజ్



ఆగస్టు 2 పల్లె వెలుగు దినపత్రిక కీసర పోలీస్ స్టేషన్ బాధ్యతలు చేపట్టినందుకు సిఐ ఆంజనేయులు సార్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వన్నీగూడ గ్రామ మాజీ వార్డు మెంబెర్ రాగులు బాలునర్సింహా ముదిరాజ్, గ్రామ పెద్దలు రెడ్డబోయిన నగేష్ ముదిరాజ్. రాగులు పవన్ కుమార్‌లి కీసర %దీ=వా% గ్రామ ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్ ముదిరాజ్ యువత ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్ గారు...

# గట్టి ఇప్పలపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన ఎంపీ మల్లు రవి గారిని , ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి ని సన్మానించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు



పల్లె వెలుగు దినపత్రిక రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం గట్టి ఇప్పలపల్లిలి గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చి యూనియన్ బ్యాంక్ ఆఫ్ యూనియన్ మంజూరు చేపించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారికి కల్వకుర్తి శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి గారిని కొల్లాపూర్ బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి క ృషా?రావు గారి ఆధ్వర్యంలో సన్మానించిన గట్టి ఇప్పలపల్లి కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రేణు రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఇంద్రకంటి శివకుమార్ గౌడ్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు శంకర్, నాయకులు మట్ట అంజయ్య , మాజీ వార్డ్ మెంబర్ మోకురాల నరేందర్ గౌడ్ మధు రెడ్డి, మచ్చేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల వద్ద చెత్త చూసి ఊరుకోలేక చేతిలో చీపురు పట్టిన బీజేపీ పసుపుల ప్రశాంత్ ముదిరాజ్



షాద్ నగర్ పల్లెవెలుగు దినపత్రిక బీజేపీ నిర్వహించిన బీసీ మహాధర్నా కార్యక్రమానికి బయలుదేరుతున్న సమయంలో షాద్ నగర్ పట్టణంలోని ప్రధాన కూడలిలో గల విగ్రహాల చుట్టూ అశుభ్రతను గమనించిన బీజేపీ యువ నాయకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ గారు తీవ్రంగా స్పందించారు. నలుగురి బాధ్యత అని విస్మరిస్తున్న సమయంలో, జనాలను కళ్లు తెరిచేలా చేస్తూ, తానే స్వయంగా చేతిలో చీపురు పట్టి శుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించడం ప్రజల హ ృదయాలను తాకింది.పరిపాలన పరంగా పాలకులు నిర్లక్ష్యం చేస్తూ విగ్రహాల చుట్టూ చెత్త పేరుకోవడానికి గల కారణంగా ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్న తరుణంలో, ఓ యువ నాయకుడు తన మార్గాన్ని విడిచి ఇలా స్వఛతే కోసం స్వయంగా పని చేయడం నేడు అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.ఈ సందరరేగా ఆయన అధికారులకు గట్టి హితవు పలుకుతూ,ప్రతి రోజూ విగ్రహాల వద్ద శుభ్రత కార్యక్రమం తప్పనిసరి. జయంతి,వర్ధంతుల నాడు కాదు%ౌా% ప్రజల హ ృదయంలో వారి సూర్తీ జీవించాలంటే, దానిని ప్రాక్టికల్‌గా చూపించాలి," అంటూ వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోయ కుర్మయ్య, శివలింగం, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వారికి రేషన్ కార్డులు రద్దు!

రేషన్ కార్డుల జాబితా నుంచి అనర్హుల ఏరివేతకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పాత, కొత్త రేషన్ కార్డులకు ఇది ఇబ్బందిగా మారింది. ఆదాయపు పన్ను చెల్లిస్తూ రేషన్ పొందుతుంటే రేషన్ కార్డు తొలగించడం ఖాయమని తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన మార్గదర్శకాలే అందుకు నిదర్శనం. ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకం కింద లబ్ధిపొందుతున్న వారిలో అనర్హులను తొలగించడానికి కేంద్రం కసరత్తు ప్రారంభించింది. ఆదాయ పన్ను శాఖ కేంద్ర ఆహార శాఖకు సహకారం అందించనుండగా లబ్ధిదారుల వ్యవహారం మంత్రిత్వశాఖలోని ఫుడ్ అండ్ డిస్ట్రిబుషన్ (బీఎఫ్పీడీ) విభాగానికి ఆదాయం పన్ను శాఖ సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలే స్పష్టం చేస్తున్నాయి. ఈ క్రమంలో లబ్దిదారుల ఆధార్ నంబర్ లేదా పాన్ వివరాలను ఆదాయ పన్ను శాఖకు డీఎఫ్పీడీ ఇవ్వనుండగా దీని ఆధారంగా లబ్ధిదారుని ఆర్థిక స్థితిగతులను ఆదాయపన్ను శాఖ నిర్ధారించి తిరిగి వివరాలను ఆహార శాఖకు అందించనుందని అధికారులు చెబుతున్నారు.

# బిజెపి నేతల ముందస్తు అరెస్టులు



పల్లె వెలుగు న్యూస్ శ్రీ ఉమామహేశ్వర దేవాలయ అభివ ృద్ధి కోసం జరుగుతున్న దోపిడికి నిరసనగా అమ్రాబాద్ మండలం నుంచి శ్రీ ఉమామహేశ్వరం వరకు నిర్వహించబోయే పాదయాత్రలో పాల్గొనబోయిన బిజెపి నాయకులను పోలీసులు ఉదయాన్నే ముందస్తుగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం అని నాయకులు తెలిపారు. ఇది ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమే కాకుండా హిందూ ధర్మాన్ని అవమానపరచడమే స్కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అరెస్టులను ఉపసంహరించుకుని పాదయాత్రకు అనుమతించాలి. లేదంటే బిజెపి ఉద్యమ కార్యాచరణ చేపడుతుంది అని నాయకులు తెలిపారు గంగినేని సురేష్

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అర్జీదారులను ఆరా తీసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరుచీఫ్ బ్యూరో, ఆగష్టు, 2 పల్లెవెలుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారులు సంత ృప్తిపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆరా తీశారు. శనివారం సాయంత్రం కొంతమంది పిజిఆర్ఎస్ అర్జీదారులకు ఫోన్ చేసి, ముఖ్యంగా నాణ్యత, సంత ృప్తికరమైన పరిష్కారం లభించిందా అని కలెక్టర్ స్వయంగా ఫిర్యాదుదారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే మాత్రమే ప్రాధాన్యత పరిమితం కాకుండా సదరు సమస్య పరిష్కారం ద్వారా ప్రజల సంత ృప్తి స్థాయి పెరిగి సుపరిపాలనకు నిజమైన అర్థం తీసుకువచ్చేందుకు జిల్లా యంత్రాంగం క ృషి చేస్తోంది. పరిష్కరమైన దరఖాస్తులకు సంబంధించి దరఖాస్తుదారులకు జిల్లా కలెక్టర్ స్వయంగా ఫోన్ చేసి వారి సమస్య పరిష్కారం, క్షేత్రస్థాయిలో అధికారులు తీసుకున్న చర్యలు, ప్రజల సంత ృప్తి స్థాయిని ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. ఏలూరు గొల్లాయిగూడెంనకు చెందిన సిహెచ్. లక్ష్మి తన రైస్ కార్డు మాపింగ్ సక్రమంగా జరగలేదని పిజిఆర్ఎస్ లో దరఖాస్తు చేయగా వెంటనే పరిష్కరించారు. సమస్య పరిష్కారంపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి లక్ష్మి కి ఫోన్ చేసి పరిష్కారంపై సంత ృప్తి ని అడిగి తెలుసుకున్నారు. చాలా కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న సమస్య, మీ వద్దకు వచ్చి తెలియజేయగానే పరిష్కారం అయ్యిందని సంతోషంతో కలెక్టర్ కు లక్ష్మి క ృతజ్ఞతలు తెలియజేసారు. ముసునూరుకు చెందిన కె. రాంబాబు తన గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రైతులకు అందుబాటులో ఉండడంలేదని ఫిర్యాదు చేయగా, వ్యవసాయాధికారుల ఆదేశాలతో రైతులకు అందుబాటులో ఉంటున్నారని, తన సమస్య పరిష్కారంపై రాంబాబు సంత ృప్తి వ్యక్తం చేశారు. నూజివీడు కు చెందిన పి . వెంకట్రావు తన గేదె గత వరదలలో కొట్టుకుపోయిందని, పరిహారం అందించాల్సిందిగా దరఖాస్తు చేశారు. అధికారులు దరఖాస్తును పరిశీలించి ఈనెల 4వ తేదీన నూజివీడు సబ్ కలెక్టర్ చేతుల మీదుగా పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడంపై దరఖాస్తుదారు తన సంత ృప్తిని వెలిబుచ్చారు. జంగారెడ్డిగూడెం రాజులకాలనీకి చెందిన రత్నకుమారి, ఆగిరిపల్లికి చెందిన బి. కోటేశ్వరరావు తల్లికి వందనం దరఖాస్తు అధిక విద్యుత్ వినియోగం కారణంగా తిరస్కరించారని తమ దరఖాస్తులో తెలిపారు. వీటికి సంబంధించి విద్యుత్ సంస్థ వారు పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని, మరి కొద్ది రోజులలో ఈ సమస్య పరిష్కారం కాగలదని అధికారులు తమకు తెలియజేసారని వారు కలెక్టర్ కు తెలియజేసారు. పి . రాంబాబు సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయగా, తదుపరి సదరం స్లాట్ లు విడదల చేసే సమయంలో రాంబాబు దరఖాస్తును పరిగణనలోనికి తీసుకుంటామని అధికారులు తెలియజేసారని రాంబాబు



తెలియజేసారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కారణంగా ప్రభుత్వ యంత్రాంగంలో క్షేత్రస్థాయిలో సమస్యలపై స్పష్టమైన అవగాహన కలగడంతో పాటు, క్షేత్రస్థాయిలో పరీక్షించి నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు మేలు చేసే విధంగా పరిష్కారానికి జవాబుదారీతనంతో చర్యలు తీసుకునేందుకు వీలుంటుంది. దీనివల్ల ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తున్న సుపరిపాలన కు మరింత చేయూతను ఇవ్వడంతోపాటు రాష్ట్ర స్థాయిలో ఏలూరు జిల్లా ప్రతిష్ట మరింత ఇనుమడిస్తుంది.

# వ్యవసాయంలో.. ఆర్థిక ఇబ్బందులు రాకూడదు..!



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి “అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం” 2025 - 26 మొదటి విడత ప్రారంభం

## జిల్లాలో 1,94,047 మంది రైతులకు రూ.132.93 కోట్ల లబ్ధి

కడప,చీఫ్ బ్యూరో ఆగస్టు 2 : పల్లెవెలుగు దేశానికి వెన్నుముక అయిన అన్నదాతకు వ్యవసాయంలో ఎలాంటి ఆర్థిక ఒడిదుడుకులు రాకూడదన్నదే.. “అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్” పథకం ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో భాగంగా.. శనివారం ప్రకాశం జిల్లా దర్శి మండలం ఈస్ట్ వీరాయపాలెం గ్రామం నుంచి “అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం” 2025 - 26 సం. నికి మొదటి విడత లబ్ది మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అందుకు సంబంధించి జిల్లా కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు మండల పరిధిలోని చెన్నంరాజుపల్లెలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డి.ఆ శ్రీధర్ చెరుకూరి తోపాటు.. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ డి.ఆ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... దేశానికి వెన్నుముక అయిన అన్నదాత వ్యవసాయ సాగుబడిలో ఆర్థిక ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు “అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్” పథకం పేరుతో రైతులకు ఆర్థిక చేయుతను ఇచ్చే బ ృహత్తర కార్యక్రమాన్ని.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒంగోలు ల్లా దర్శిలో ఏర్పాటు చేసిన సభ నుండి ప్రారంభించారన్నారు. కాగా ఈ పథకం కింద మొదటి విడతగా ఒక్కక్కరికి రూ.7000 ల చొప్పున వైఎస్ఆర్ కడప జిల్లాలో 1,94,047 మంది రైతులకు.. అన్నదాత సుఖీభవ కింద (ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున) మొత్తం రూ.97.0235 కోట్లు, పీఎం కిసాన్ కింద (ఒక్కొక్కరికి రూ.2 వేలు చొప్పున) మొత్తం రూ.35.91 కోట్లు కలిపి మొత్తం రూ.132.93 కోట్ల మేర లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు.ఇటీవల రైతులు చాలా మంది అధిక మోతాదులో రసాయన ఎరువులను వినియోగిస్తున్నారు. అధికంగా మోతాదుకు మించి రసాయన ఎరువులను వినియోగించడం ద్వారా.. రైతు కుటుంబాల ఆరోగ్యం పడవ్వడమే కాకుండా.. ప్రక ృతికి కూడా హాని కలిగించే విషయం అన్న నిజాన్ని గుర్తించి నడుచుకోవలన్నారు. మోనో క్రాప్ కల్చర్ ను మానుకుని.. బహుళ పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చడం కోసం ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు, రాయితీలు నదిస్తోందన్నారు. సంప్రదాయ పంటలకు ఆదాయం తక్కువే అని, అదే ఉద్యాన పంటల సాగుపై ద ృష్టి సారిస్తే.. ఒక్క ఎకరాకు కనీసం లక్ష రూపాయల ఆదాయము గడించే అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లాలో అధిక ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను రైతులకు సూర్తీని ఇచ్చే రాజస్థాన్ లోని ఒక గ్రామాన్ని పరిశీలించేందుకు కూడా పంపించడం జరిగిందన్నారు.ప్రస్తుతం మనం పండించే దిగుబడి ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించలేని పరిస్థితి ఎదుఎయితే.. రైతుల పరిస్థితి ఏంటి అని గుర్తు చేశారు. ఈ విషయాన్ని గుర్తుంచుకొని రైతులు అవగాహన పెంపొందించుకుని.. ఉద్యాన పంటల సాగుపై ద ృష్టి సారించి పంటల దిగుబడిలో ఆదాయాన్ని, కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు కూడా ఈ విషయాల్లో రైతులను చైతన్యవంతులను చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.కాగా.. కొన్ని కారణాల వల్ల నాన్ అపరేటివ్ బ్యాంకు అంకౌంట్లకు లబ్ది మొత్తం వెంటనే జమ కాకపోవచ్చున్నారు. కావున పథకం లబ్ది పొందడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురయితే.. సంబందిత జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో గానీ, స్థానిక మండల వ్యవసాయ అధికారిని సంప్రదించవచ్చున్నారు.ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోంది. మన ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది, విధి విధానాలను కట్టుబడి ఉంది న్ని తెలిపారు. రాష్ట్ర అభివ ృద్ధి కోసం ఒక విజన్ తో ముందుకు సాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభువ ృద్ధిలో మనం కూడా భాగస్వామ్యం అవుదాం నన్నారు. ఇటీవలే... దేశానికే సూర్తినిచ్చేలా పి4 ఫౌండేషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తూ.. సమాజమాలో పేదరికాన్ని నిర్మూలించే లక్ష్యంతో.. బంగారు కుటుంబాలను, మార్గదర్శులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివ ృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.ఈ సందరరేగా అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద లబ్ధి పొందిన మండల రైతులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్ర నాయక్, ప్రొద్దుటూరు అగ్రికల్చర్ ఎడి అనిత, ఏవో వరహరి, మాజీ జడ్పిటిసి సభ్యులు మహేశ్వర్ రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, శివచంద్రారెడ్డి, చెన్నంరాజుపల్లి సర్పంచ్ రాజువారి ఆదిలక్ష్మమ్మ, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ రాజువారి వెంకటసుబ్బయ్య, లింగాపురం లింగాపురం సింగల్ విండో అధ్యక్షుడు సిద్ధారెడ్డి నాగ మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# సేవా కార్యక్రమాల్లో ప్రపంచంలోనే నంబర్ వన్ గా రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి కేశవరెడ్డి

## ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అధ్యక్షునిగా పోలేపల్లి సత్యనారాయణ.. సెక్రటరీగా బైసాని రవి ప్రకాష్





ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 2పల్లెవెలుగు ప్రపంచంలోనే సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ ముందుందని సేవే పరమావధిగా పనిచేస్తున్న రోటరీ క్లబ్ అని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి కేశవరెడ్డి తెలిపారు శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో జరిగిన రోటరీ క్లబ్ నూతన కమిటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందరరేగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ నూతన ప్రెసిడెంట్ గా పోలేపల్లి సత్యనారాయణ, సెక్రటరీగా బైసాని రవి ప్రకాష్ లచేత రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి. కేశవరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే ఇన్నర్ వీల్ క్లబ్ (మహిళా విభాగం) అధ్యక్షురాలిగా వై.కవిత, సెక్రటరీగా బైసాని ఉమామహేశ్వరి లను 2025బి26 ఆర్థిక సంవత్సరానికి గాను ఎంపికై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందరరేగా ఆయన రోటరీ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి వివరంగా వివరించారు సేవా కార్యక్రమంలో దేశంలోనే రోటరీ క్లబ్ ముందుంటుందని ఆయన తెలిపారు. రోటరీ క్లబ్ చేసే కార్యక్రమాలను ఈ ప్రాంత వాసులు వైద్య పరంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. రోటరీ క్లబ్బు కు ఎక్కడి నుండి నిధులు రావని తామంతా కలిసికట్టుగా నిధులను స్వతహాగా వేసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామన్నారు. అలాగే, మాజీ గవర్నర్ బి చెన్నప్ప రెడ్డి మాట్లాడుతూ తాను ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఎన్నో కార్యక్రమాలు చేశామన్నారు. రోటరీ అంటే సేవ కార్యక్రమాలు చేసేదే రోటరీ క్లబ్ అన్నారు. ఈ సందరరేగా విన్నర్ విల్ క్లబ్బు నూతన కమిటీకి 5 వేల రూపాయలు వారికి అందజేశారు. మాజీ గవర్నర్ శ్రీరామ్ మూర్తి,రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అసిస్టెంట్ గవర్నర్ దేవిశెట్టి హరీష్ బాబు రోటరీ సేవా కార్యక్రమాల గురించి క్లుప్తంగా ప్రసంగించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు పోలేపల్లి సత్యనారాయణ బైసాని రవి ప్రకాష్, అలాగే చార్టెడ్ ప్రెసిడెంట్ ఎం గాయత్రి విన్నర్ విల్ ప్రెసిడెంట్ కవిత కార్యదర్శి ఉమా మహేశ్వరి ప్రసంగించారు. పాస్ట్ ప్రెసిడెంట్ రామక ృషా?రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత టీఎంసీ వేణుగోపాల్, రోటరీ క్లబ్ సేవా తదితర వాటిని గురించి గురించి తెలిపారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు బైసాని రవి ప్రకాష్ ను, రోటరీ క్లబ్ సభ్యులు పుర ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు విశ్రాంతి ప్రిన్సిపల్ శంకర్ రెడ్డి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్లు సుబ్బారెడ్డి బాలిరెడ్డి, రొటేరియన్లు టంగుటూరి సత్యనారాయణ (శబరీష్ సత్యం), ఫాస్ట్ ప్రెసిడెంట్ పేరూరు విజయ్ కుమార్, న్యాయవాది సుబ్బారెడ్డి, మాటీవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నూతన ప్రెసిడెంట్ సత్యనారాయణ, కార్యదర్శి బైసాని రవి ప్రకాష్ లను పుర ప్రముఖులు ఘనంగా సత్కరించారు.





# చెప్పు రూపంలో కబళించిన మృత్యువు



బండి ఆత్మకూరు పల్లెవెలుగు ఆగస్టు 2 : నింద లేనిదే బొంది( ప్రాణం) పోదు అని పెద్దలు అంటూ ఉంటారు. మ ృత్యువు ఏ రూపాన వచ్చి హరించుకొని పోతుందో ఎవరికీ తెలియదు. ఇక్కడ మాత్రం చెప్పు రూపంలో ఓ యువకుడిని మ ృత్యువు బలితీసుకుంది. బండి ఆత్మకూరుకు చెందిన ఆటో డ్రైవర్ ముర్తుజావలి కుమారుడు మూర్తుజావలి హుస్సేన్ ( వలి -22) శుక్రవారం సాయంత్రం బండి ఆత్మకూర్ దర్గా వద్ద ఆటోను కడుక్కునేందుకు వచ్చాడు. ఆటో కడుక్కునే ప్రయత్నం చేస్తుండగా కాలికి ఉన్న చెప్పు జారిపోయి నీటిపై తేలింది. దీంతో ఆటో కడుగుతున్న వలి చెప్పుకోసమని ముందుకు వెళ్లాడు. పాపం! చెప్పు రూపంలో తనను మ ృత్యువు ఆహ్వానిస్తూ ఉందని గుర్తించలేకపోయాడు. చెప్పుకోసమని ముందుకు వెళుతూ కుందూ నది మధ్యకు వెళ్లి గల్లంతయ్యాడు. దాదాపు 17వేల క్యూసెక్కులతో ఉధ ృతంగా ప్రవహిస్తున్న కుందునది దాటికి వలి నీట మునిగి కొట్టుకొని పోయాడు.



దీంతో వలి గల్లంతైన విషయంపై భిన్నమైన కథనాలు వినిపించాయి. ఆటో కడిగే సమయంలోనే కొందరు మిత్రులు వచ్చి వలిని తీసుకు వెళ్లారని వదంతులు వ్యాపించడంతో సదరు వ్యక్తులను పోలీసులు పిలిపించి విచారించి పంపించి వేశారు. తర్వాత బంధువులు స్నేహితులు ముందు వెంట కోయిలకుంట్ల ప్రాంతం వరకు గాలింపు చర్యలు చేపట్టారు.నీట మునిగిన వలి మ ృతదేహం శనివారం సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో కాకనూరు బ్రిడ్జి వద్ద కనిపించింది. కొందరు వ్యక్తులు అక్కడ శవాన్ని ఆపే ప్రయత్నం చేసినప్పటికీ శవం నది వెంట కొట్టుకొని పోయింది. నంద్యాల మండలం భీమవరం వాగు వద్ద శవం కొట్టుకొని వస్తూ ఉందని తెలిసి హెడ్ కానిస్టేబుల్ నరసింహులు కానిస్టేబుల్ మనోహర్ మ ృతుడి బంధువులు నందమూరి నగర్ వద్ద కాపు కాశారు. అప్పటికి కూడా ఆచూకీ లభించకపోవడంతో తిరిగి భీమవరం వంతెన వద్దకు చేరుకున్నారు. ఎస్ఐ జగన్మోహన్ అక్కడికి చేరుకొని గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం డ్రోన్ సిబ్బందిని రప్పించి డ్రోన్ ద్వారా వలి మ ృతదేహం ఆచూకీ కొరకు గాలింపు చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికీ ఫలితం లభించకపోవడంతో ఆదివారం పడవలను తెప్పించి గాలింపు చర్యలు చేపట్టాలని పోలీసులు నిర?యించుకున్నారు.

# ఇక్కడ పండుగ వాతావరణం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 2 : ఇక్కడ పండుగ వాతావరణం నెలకొని ఉంది. ఇక్కడ అంటే! ఇక్కడేనండి బాబు! బండి ఆత్మకూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అన్నమాట! మండల స్థాయి నాయకులు, అందులోనూ అధికార పార్టీకి చెందిన నాయకులు, మండల స్థాయి అధికారులతో పాటు, జిల్లాస్థాయి కి చెందిన అధికారులు సైతం శనివారం ఇక్కడికి చేరుకున్నారు. కార్యాలయం ఆవరణంలో పండుగ వాతావరణ న్ని ఏర్పాటు చేయించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద వారి ఖాతాలలో నగదు సొమ్ము జమ చేస్తున్న కారణంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు రైతులు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం ద ృష్టిలో పెట్టుకొని పనిచేస్తుందని ఆ దిశగానే అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు అమలు చేస్తూ ఉందని నాయకులు పేర్కొన్నారు. సమావేశ అనంతరం మండలంలో 7734 మంది రైతులకు ఐదు కోట్ల 38 లక్షల మేరకు మంజూరు అయిన మెగా చెక్కును చెక్కును ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా డీఆర్సీడీఏ మద్దిలేటి ఏ డి ఏ చెన్నయ్య తదితరులు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కు సంబంధించి ఏదైనా సందేహాలు ఉంటే 1505 2551 కి ఫోన్ చేసి నివ ృత్తి చేసుకోవాలని అన్నారు. ఆధార్ నుండి లింక్ అయిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి 7వేల రూపాయలు రైతుల ఖాతాలో జమవుతాయని అర్హత ఉండి నగదు సొమ్ము జమ కాకపోతే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్, తహసిల్దార్ పద్మావతమ్మ, ఏవో శ్యామలమ్మ, వ్యవసాయ అధికారి పవన్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ము మ్మడి నాగ క ృషా?రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి తెలుగు వైస్ చైర్మన్ కంచర్ల మనోహర్ చౌదరి, బాల సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, శ్రీశైలం టేస్టీ బోర్డు మాజీ డైరెక్టర్ చిట్టిబోట్ల భరద్వాజ్ శర్మ, తెలుగు యువత అధ్యక్షులు మల్లేష్ రెడ్డి, జాకీర్ ఖాన్,, అంజాత్ ఖాన్, మధుసూదన్ రెడ్డి కొత్తూరయ్య పాటు తదితరులు పాల్గొన్నారు

# సృష్టిలో మధురమైనది స్నేహం




నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 02. (పల్లెవెలుగు స ృష్టిలో మధురమైనది స్నేహం. అలాంటి స్నేహం మనిషికి ఆరో ప్రాణం. మంచి వారితో స్నేహం చేయడం వల్ల కలిగే లాభాలెలా ఉంటాయో మహాకవి భర్త ృహరి

**ఏనాడో సెలవిచ్చారు....పద్యము:**

సత్యసూక్తి ఘటించారు ధీ జడిమ మాన్పుగౌరవ మొసంగు జనులకు కలుష మడచు గీర్తి ప్రకటించు చిత్తవి స్ఫూర్తి జేయు సాధుసంగంబు సకలార్థ సాధనంబు

**విశ్లేషణ:** ఈ ప్రపంచములో సజ్జన సాంగత్యాన్నిమించింది మరొకటి లేదు.. మంచివారితో చేసే సాహవాసం ప్రజలకు సత్య వాక్కునుప్రసాదిస్తుంది.. అంటే నిజం మాత్రమే చెప్పే శక్తిని కలిగిస్తుంది.. బుద్ధి మాంద్యాన్ని పోగొడుతుంది.. సమాజములో గౌరవం కలిగేటట్లు చేస్తుంది.. పాపాలనునశింపచేస్తుంది..అంతే కాదు మంచి వారితో చేసే స్నేహం ఎల్లప్పుడూ మంచి కీర్తిని సంపాదించి పెడుతుంది... బుద్ధి చక్కగా వికసింపజేస్తుంది కూడా. మంచి వారితో స్నేహం చేస్తే అన్నీ మంచి లక్షణాలే కలుగుతాయి. కాబట్టి మానవునికి మంచి వారి సాంగత్యం ఎంతో అవసరం..రామాయణములో రామునికి సజ్జన సాంగత్యం వల్ల రావణుణి? గెలిచారు రామునితో మిత్రత్వం వల్ల వాళ్లు కూడాఎంతో పునీతులయ్యారు... కాబట్టి మనము చేసే సాంగత్యం మన మంచికి, మన ఎదుగుదలకు సహకరించి, మన మేలు కోరే వారితోనే స్నేహం చెయ్యాలి. అప్పుడు మన జీవితం కూడా ఎంతో సుఖప్రదంగా గొప్ప సాగుతుంది.కొప్పుల ప్రసాద్ నంద్యాల .

# డిసెంబర్ లోగా నియోజకవర్గంలోని ఇల్లు పూర్తి చేయాలి

## జిల్లా హౌసింగ్ అధికారి హరిగోపాల్




ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 2 పల్లెవెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశంలో మందిరంలో నియోజకవర్గస్థాయి ఇళ్ల నిర్మాణం పై సమీక్ష సమావేశం నిర్వహించారు శనివారం నాడు జరిగిన ఈ సమావేశానికి హౌసింగ్ జిల్లా అధికారి అయిన హరి గోపాల్ మరియు డివిజనల్ అధికారి విజయబాబు కలిసి ఆళ్లగడ్డ నియోజవర్గానికి సంబంధించి అన్ని మండలాల హౌసింగ్ ఏ ఈ లు,వర్క్ ఇన్స్పెక్టర్స్ సిబ్బందితో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా ఆళ్లగడ్డ కుసంబంధించి ఇళ్ల పురోగతి గురించి సమీక్ష నిర్వహించారు అలాగే వచ్చేడిసెంబర్లో గా ప్రోగ్రెస్ లో ఉన్న అన్ని ఇల్లు పూర్తి చేసుకోవాలని హౌసింగ్ జిల్లా అధికారి హరి గోపాల్ తెలిపారు.

## విమానంలో ప్రయాణికుడి చెంప పగలగొట్టిన వ్యక్తి.. ఇండిగో సీరియస్

ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడు తోటి ప్రయాణికుడిపై చేయి చేసుకున్న ఘటన కలకలం రేపింది. ముంబై నుంచి కోల్‌కతా వెళ్తున్న విమానంలో ఈ సంఘటన చోటుచేసుకోగా, దాడికి పాల్పడిన వ్యక్తిపై ఇండిగో సంస్థ విమానయాన నిషేధం విధించింది. ఈ ఘటన అనంతరం ఇద్దరు ప్రయాణికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం ముంబై నుంచి కోల్‌కతా బయల్దేరిన ఇండిగో విమానం 6%జు%138లో ఈ ఘటన జరిగింది. విమానం గాల్లో ఉండగా, సీటులో కూర్చున్న ఓ వ్యక్తి నడవలో నిలబడి ఉన్న మరో ప్రయాణికుడి చెంపపై బలంగా కొట్టాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఆ వీడియోలో, దాడికి గురైన ప్రయాణికుడు ఏడుస్తుండగా, విమాన సిబ్బంది అతడిని వేరే సీటులోకి మార్చడం కనిపించింది. "అలా చేయొద్దు" అని క్యాబిన్ సిబ్బంది ఒకరు దాడి చేసిన వ్యక్తిని వారించడం, "కొట్టే హక్కు నీకు లేదు" అని మరో ప్రయాణికుడు ప్రశ్నించడం వినిపించింది. దాడికి గురైన వ్యక్తికి పానిక్ అటాక్ వచ్చినట్లు కూడా వీడియోలో కొందరు మాట్లాడుకోవడం గమనార్హం. విమానం కోల్‌కతాలో ల్యాండ్ అయిన వెంటనే దాడికి పాల్పడిన ప్రయాణికుడిని విమానాశ్రయ భద్రతా అధికారులకు అప్పగించారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో సమీక్ష జరిపిన అనంతరం, ప్రయాణికుల భద్రతకు కట్టుబడి ఉన్నామని, నిబంధనల ప్రకారం ఆ వ్యక్తిపై తమ విమానాల్లో ప్రయాణించకుండా నిషేధం విధిస్తున్నట్లు ఇండిగో శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఈ నిషేధం ఎంతకాలం ఉంటుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ ఘటనపై ఎయిర్‌పోర్ట్ డివిజన్ డీసీపీ ఐశ్వర్య సాగర్ స్పందిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నివారించేందుకు భారతీయ నాగరిక సురక్షా సంహితలోని సెక్షన్ 170, 120 కింద ఇద్దరు ప్రయాణికులను అరెస్ట్ చేసినట్లు ధ్రువీకరించారు.

## 15 మంది పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్



రికగ్నిషన్ యాప్‌లో పంచాయతీ కార్యదర్శులు పోస్టు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ధనసరి సీతక్క తీవ్రంగా స్పందించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించడాన్ని ఉపేక్షించవద్దని హెచ్చరించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా విచారించిన ఆ శాఖ ఉన్నతాధికారులు పాత ఫొటోలు పోస్టు చేసిన 15 మంది పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 'ఫేస్ రికగ్నిషన్ యాప్'తో ఉద్యోగుల హాజరు ప్రక్రియ కొనసాగుతుంది.

అయితతే, 2 రోజుల క్రితం ఓ జిల్లాలోని పంచాయతీ కార్యదర్శి.. సీఎం రేవంత్ రెడ్డి ఫొటో అప్‌లోడ్ చేసిన విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఉన్నతాధికారులు శనివారం చేపట్టిన రాష్ట్ర వ్యాప్తంగా విచారణలో 553 మంది పంచాయతీ కార్యదర్శులు అనుమానాస్పదంగా ఫేక్ అటెండెన్స్ వేస్తున్నట్లు గుర్తించారు. ఔట్ సోర్సింగ్ విభాగంలో పని చేస్తున్న ఓ పంచాయతీ కార్యదర్శిని సర్వీసు నుంచి తొలగించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పది మందితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 15 మందిని సస్పెండ్ చేశారు. మిగతా వారితోపాటు విధుల నిర్వహణలో అశ్రద్ధగా ఉన్న 47 మంది ఎంపీఓలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. వారిపై శాఖ పరంగా చర్యలకు ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

# పుష్పగిరి ఐదు నదులు ఒకే చోట



ఒకే పానవట్టం మీద 5 లింగాలను ఎప్పుడన్నా చూశారా? కంచి,పూరి లాగా ఆంధ్ర దేశంలోని ఏకైక శంకరాచార్య మఠం ఏదో తెలుసా..? ఒకే క్షేత్రంలో ఒకే దేవుణి? పది కంటే ఎక్కువ రూపాలలో కొలిచే క్షేత్రం గురించి తెలుసా? అన్నిటికీ ఒకే సమాధానమది పుష్పగిరి. దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన పుష్పగిరి కడప నుంచి 16 కి.మీ. దూరంలో ఉంది. ఆదిశంకరులు పూజించిన చంద్రమౌళీశ్వర లింగం ఇక్కడ ఉంది.కడప నుంచి కర్నూలుకు వెళ్ళే మార్గంలో చెన్నూరు సమీపంలో ఎడమవైపు ప్రక్క మార్గంలో వెళితే పుష్పగిరి వస్తుంది. ఈక్షేత్రం కొండ మీద ఉంది.షక్రింద పుష్పగిరి గ్రామం ఉంది. గ్రామానికి, క్షేత్రానికి మధ్య పెన్నా నది ప్రవహిస్తుంది. శైవులకూ, వైష?వులకూ కూడా పుష్పగిరి ప్రముఖ పుణ్య క్షేత్రం. వైష?వులు దీనిని మధ్య అహోబిలం అనీ, శైవులు దీనిని మధ్య కైలాసం అనీ అంటారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఇదొక్కటే శంకరాచార్య మఠం.పుష్పగిరి సమీపంలో పాపఘ్ని, కుముద్వతి, వల్కల, మాండవి నదులు పెన్నలో కలుస్తాయి. అందుకే పుష్పగిరిని పంచనదీ క్షేత్రమంటారు. హరిహరాదుల క్షేత్రం. శివ స్వరూపుడైన వైద్యనాదేశ్వరుడు, విష? స్వరూపుడైనచెన్నకేశవస్వామి నిలయమైన పుష్పగిరి హరిహర క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. పరీక్షిత్తు వంశాన్ని నిర్వీర్యం చెయడానికి జనమేజయుడు చేసిన సర్పయాగ పాప పరిహారార్థం శుకమహర్షి ఆదేశంపై పుష్పగిరి కొండపై ఈఆలయమును నిర్మించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. చోళులు, పల్లవులు, శ్రీక ృష?దేవరాయలు ఆతర్వాతి కాలంలో ఆలయాన్ని అభివ ృద్ధి చేశారని చరిత్ర ద్వారా తెలుస్తుంది. కొండ మీద ఒకే ఆవరణంలో చెన్నకేశవాలయం, సంతాన మల్లేశ్వరాలయం ఉన్నాయి. ఈ ఆవరణంలోనే ఉమా మహేశ్వర, రాజ్యలక్ష్మి, రుద్రపాద, యోగాంజనేయ, సాక్షిమల్లేశ్వరస్వామి ఆలయాలనుదర్శించుకోవచ్చుపుష్పగిరిలోనే పాప వినాశేశ్వరుడు, దుంటి వినాయకుడు, పుష్ప నాథేశ్వరుడు, కమల సంభవేశ్ఆదిశంకరాచార్యులు ఆలయాలున్నాయి. రుద్ర పాదము, విష? పాదము ఈ కొండ మీదనే ఉన్నాయి.వరదలు వచ్చినప్పుడు పెన్న దాటి ఆవలి వైపుకు వెళ్ళలేరు. అప్పుడు ఈవలి వైపు అభినవ చెన్నకేశవ స్వామికి పూజలు జరుగుతాయి పాతాళ గణపతిని దర్శించుకొని పూజలు చేసెందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. జగద్గురువు ఆదిశంకరాచార్యులు స్వహస్తాలతో ప్రతిష్టించిన శ్రీచక్రాన్ని దర్శించుకోవడం భక్తులు భాగ్యంగా భావిస్తారు. లోకాస్సమస్తాః సుఖినోభవం సమస్త సన్మంగళాని భవంతు

## తల్లిపాల వారోత్సవాలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 2 పల్లెవెలుగు** తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు శనివారం నాడు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తల్లులకు తల్లి పాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు బిడ్డ పుట్టిన గంటలోపు వచ్చేటటువంటి మురిపాలను కచ్చితంగా బిడ్డకు పట్టించాలన్నారు ఆ పాలను కొలెస్ట్రా%శీ% అంటారు ఆ పాలలో బిడ్డకు కావలసినటువంటి పోషకాలు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందన్నారు తల్లిపాలు బిడ్డ హక్కు తొలి టీకా బిడ్డకు కవచం లాంటిదని ఆరోగ్య భవితకు బలమైన పునాది అన్నారు తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకే కాక తల్లి కూడా శారీరకంగా ఆరోగ్యంగా మానసికంగా ఊరట లభిస్తుంది తల్లిపాలు ఇవ్వడంతో మొత్తం కుటుంబమంతా తల్లికి సహకరిస్తుందన్నారు తల్లిపాలు తాగడం వలన తల్లి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందన్నారు తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా నివారిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎమ్మెస్ కే అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు



# రష్యాలో ఆగని భూకంపాలు

**రష్యాలోని కమ్చత్కాలో ఆగని భూప్రకంపనలు**

**కొన్ని రోజుల క్రితం 8.7 తీవ్రతతో భారీ భూకంపం**

**తాజాగా శనివారం 5.4 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు**

**భారీ భూకంపం తర్వాత జారీ అయిన సునామీ హెచ్చరికలు**

**స్థానికుల్లో తీవ్ర భయాందోళన, భవనాలకు నష్టం**

**'పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్'లో ఉండటమే వరుస భూకంపాలకు కారణం**

రష్యాలోని కమ్చత్కా ద్వీపకల్పంలో భూకంపాల ప్రకంపనలు కొనసాగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం 8.7 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం, సునామీ భయాలను రేకెత్తించిన విషయం మరవక ముందే, శనివారం నాడు అదే ప్రాంతంలో మరోసారి భూమి కంపించింది. ఈ వరుస ఘటనలతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

వివరాల్లోకి వెళితే, జులై 30న కమ్చత్కా తీరంలో శక్తివంతమైన భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 8.7గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్జీఎస్) ధ్రువీకరించింది. తొలుత భూకంప తీవ్రతను 8.0గా అంచనా వేసినప్పటికీ, తాజా సమాచారం ఆధారంగా దానిని 8.7కు సవరించారు. పెట్రోపావ్లోవ్స్క్-కమ్చత్స్కీ నగరానికి ఆగ్నేయంగా 125 కిలోమీటర్ల దూరంలో, సముద్ర గర్భంలో 19.3 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు.ఈ భారీ భూకంపం కారణంగా పసిఫిక్ మహాసముద్రంలోని పలు ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. రష్యా, జపాన్ తీర ప్రాంతాలను మూడు గంటల్లో సునామీ అలలు తాకే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. దీంతో అప్రమత్తమైన యంత్రాంగం తీర ప్రాంత ప్రజలను సురక్షితమైన, ఎత్తైన ప్రదేశాలకు తరలివెళ్లాలని సూచించింది. భూకంపం కారణంగా భవనాలు తీవ్రంగా కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఫర్నిచర్ దానంతట అదే కదులుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. పలుచోట్ల భవనాలకు, మౌలిక వసతులకు నష్టం వాటిల్లినట్లు స్థానిక నివేదికలు వెల్లడించాయి. ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే, శనివారం (ఆగస్టు 2) జీఎంటీ కాలమానం ప్రకారం ఉదయం 11:06 గంటలకు అదే ప్రాంతంలో మరో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.4గా నమోదైనట్లు జర్మనీకి చెందిన జీఎఫ్జెడ్ జియోసైన్సెస్ రీసెర్చ్ సెంటర్ వెల్లడించింది. ఇది భూమికి 10 కిలోమీటర్ల లోతున సంభవించినట్లు పేర్కొంది. ప్రపంచంలో అత్యంత చురుకైన టెక్టోనిక్ జోన్లలో ఒకటైన 'పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో కమ్చత్కా ఉండటమే ఈ వరుస భూకంపాలకు ప్రధాన కారణమని భూగర్భ శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు.




## రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఉల్లి వెంకటసుబ్బయ్య



**శిరివెళ్ల ఆగస్టు 2( పల్లెవెలుగు )** ఆరుగాలం కష్టపడి ఆహార ధాన్యాల ఉత్పత్తి చేస్తున్న రైతన్నలను రాజును చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని యూనిట్ ఇన్చార్జి ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. శిరివెళ్ల ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో అల్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ శనివారం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారు ఈ సందరరేగా ఉల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారని . దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపేందుకు. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తూన్నట్లు ఇందుకోసం ప్రభుత్వం రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నట్లు యూనిట్ ఇంచార్జి తెలిపారు.ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం అమలుకు దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం నెలవారీ చేసే సాయము చాల ఎక్కువ అని అన్నారు. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని ఉల్లి వెంకటసుబ్బయ్య గుర్తు చేశారు.

## కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో నాంపల్లి కోర్టు ఆదేశాలు.. స్పందించిన కొండా సురేఖ

తనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో నాంపల్లి కోర్టు ఆదేశాలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. ఈ కేసుకు సంబంధించి కాగ్నిజెన్స్ తీసుకుని ముందుకు వెళ్లాలని నాంపల్లి కోర్టు స్పష్టం చేసిందని అన్నారు. ఈ దేశ న్యాయ వ్యవస్థపై తనకు అపారమైన గౌరవం ఉందని పేర్కొన్నారు. కేసులు, కొట్లాటలు తనకు కొత్తేమీ కాదని అన్నారు.తన జీవితమే ఒక పోరాటమని, ఏ కేసులోనైనా కోర్టు కాగ్నిజెన్స్ తీసుకోమని చెప్పడం సర్వసాధారణమే అని ఆమె అన్నారు. ఇది జరిగి రెండు రోజులయిందని, కానీ కొన్ని ఛానల్స్ తన కేసులో 'సంచలనం.. బిగ్ బ్రేకింగ్..' అంటూ వార్తలు రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కొందరి ఉత్సాహం చూస్తుంటే తనకు చాలా ఆశ్చర్యంగా ఉందని ఆమె అన్నారు. కొండా సురేఖ అనే పేరు వినగానే కొంతమంది రిపోర్టర్లు తన కేసులో కోర్టు తీర్పు ఇచ్చిందని మీడియా, సోషల్ మీడియాల్లో రాస్తున్నారని ఆమె అన్నారు. ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. అయితే చట్టం తన పని తాను చేసుకుని పోతుందని ఆమె పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రైతు సంక్షేమ మే ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగు తోందని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. శనివారం చక్కరాళ్ల గ్రామంలో 'అన్నదాత సుఖీభవ' రైతులతో సమావేశం నిర్వహించారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని అందుకే వారికి అండగా నిలిచామ న్నారు. రైతులకు రెండు విడతల్లో రూ.20లు ఇస్తున్నా మని, మొదటివిడతగా రూ.7వేలు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేసిందన్నారు. నియోజకవర్గ పరిధిలో 54,774 మంది రైతులకు రూ 37.83 కోట్లు జమ చేశామన్నారు. అనంతరం రైతులకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఆర్డీవో భరత్‌నాయక్, ఏడీఏ మోహన్ విజయకుమార్, ఏవో వెంకటరాముడు, ఆర్ఐ స్వామి, టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, ఎంపీటీసీ రాజు, సింగిల్‌విండ్ అధ్యక్షుడు రంగప్ప, నాయకులు, రామానాయుడు, తిమ్మరాజు, డాన్, రాంపల్లి రంగప్ప, బిజేపి నాయకుడు గోవర్ధన్ ఉన్నారు.

**అన్నదాత సుఖీభవతో రైతుకు ఆసరా** ఆలూరు: 'అన్నదాత సుఖీభవతో' రైతులు ఆసరా లభించిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామలను సీఎం చంద్రబాబు నెరవేరుస్తున్నారని జిలా సహకార బ్యాంకు కేంద్ర చైర్మన్ విష?వర్ధన్‌రెడ్డి, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ కార్యాల యం వద్ద ఏడీఏ చెంగలరాయుడు ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. తహసీల్దార్ శోభాసువర?మ్మ, ఏవో వెంకటేశ్వరగౌడ్, ఏబీసీ డీసీ అధ్యక్షుడు నగరడోణ కిష్టప్ప, మాజీ జడ్పీటీసీ మీనాక్షినాయుడు, అశోక్, సుధాకర్ ఉన్నారు.

**తుగ్గలి:** రాష్ట్రంలో రైతులు అభివ ృద్ది చెందుతున్నట్లు టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకట్రాముడు, మనోహర్ చౌదరి, తిమ్మయ్య చౌదరి అన్నారు. శనివారం వ్యవసాయ కార్యాల యంలో అన్నదాత సుఖీభవ అమలు చేసినందుకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు క్షీరాభిషేకం అన్నారు. ఏఈవోలు లక్ష్మినారా యణ, బాల సరస్వతి, తిరుపాల్ నాయుడు, చంద్రశేఖర్ యాదవ్, వెంకటస్వామి ఉన్నారు.

**ఆలూరు:** సీఎం చంద్రబాబు రైతుకు మేలు చేశారని టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, కామినహాల్ రమేష్ అన్నారు. రైతులకు అమలు చేయడంతో శనివారం సాయంత్రం పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలి వద్ద ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఏబీసీ అధ్యక్షుడు నగరడోణ కిష్టప్ప, కన్వీనర్ అశోక్, సర్పంచ్ నాగరాజు, రఘుప్రసాద్‌రెడ్డి ఉన్నారు.

**హాలహర్వి:** మండల కేంద్రంలో భారీ బహిరంగ సభలో ఏర్పాటు చేశారు. సీఎం చ్రరందబాబు చ్రితపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ మల్లికార్జున, యువనేత రఘుప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్, తిప్పేస్వామి, కురువ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

**ఆస్పరి:**

మండలంలో 14,503 మంది రైతులకు రూ.9.9 కోట్లతో ఒక్కో రైతుకు రూ.7 వేలు చొపుపన నగదు ఖాతాల్లో జమ అయ్యింది. సొసైటీ మాజీ చైర్మన్ నానేపాటిచౌదరి, రవిప్రకాష్‌రెడ్డి సీఎం చంద్రబాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఎంపీటీసీ రహమతుల్లా, మేకల రంగనాథ్, యుగంధర్, వీరేష్ ఉన్నారు.

## అణుబాబు పేలుస్తామన్న రాహుల్ గాంధీకి రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్

**అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ చెబుతున్నారన్న కేంద్ర మంత్రి**

**దానిని వెంటనే పేల్చాలని ఎద్దేవా**

**అదే సమయంలో తనకు హాని కలగకుండా చూసుకోవాలని హితవు**

ఓటర్ల విషయంలో అణుబాంబు పేలుస్తామన్న లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్ ఇచ్చారు. అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ చెబుతున్నారని, దానిని వెంటనే పేల్చాలని ఆయన ఎద్దేవా చేశారు.

అది పేలే సమయంలో దాని వల్ల తనకు హాని కలగకుండా చూసుకోవాలని సూచించారు. గతంలో భూకంపం అంటూ ఇలాగే హెచ్చరికలు జారీ చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత అది తుస్సుమని పేలిందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి ప్రతిపక్ష నేత చేసే వ్యాఖ్యలు సరికాదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టింది. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. ఈ ప్రక్రియను రాహుల్ గాంధీ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com